01ATP04FFF_01ATP04FFF.qxd 04-06-2024 PM 11:55 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
బుధవారం 05 జూన్ 2024 పేజీలు : 04

# ఉమ్మడి అనంతపురం జిల్లాలో టిడిపి క్లీన్ స్వీప్

- రెండు ఎంపి స్థానాలు, 13 ఎమ్మెల్యే స్థానాలు టిడిపి కైవసం
- ధర్మవరం బిజెపి అభ్యర్థి గెలుపు



విక్టరీ సింబల్ చూపిస్తున్న రాయదుర్గం, కళ్యాణదుర్గం టిడిపి ఎమ్మెల్యేలు కాలవ శ్రీనివాసులు, అమిలినేని సురేంద్రబాబు

**అనంతపురం, జూన్ 4 ప్రభాతవార్త బ్యూరో**

ఉమ్మడి అనంతపురం జిల్లాలోని 14 శాసనసభ స్థానాల్లో, రెండు లోక్‌సభ స్థానాల్లో టిడిపి కూటమి క్లీన్ స్వీప్ చేసింది. 13 ఎమ్మెల్యే స్థానాలు, రెండు ఎంపి స్థానాలు టిడిపి గెలవగా, ధర్మవరం స్థానంలో బిజెపి విజయం ఎగురవేసింది. వైసీపీ ఒక్క స్థానంలో కూడా గెలవకపోవడం వైసీపీ శ్రేణులను నిరుత్సాహపరిచింది. రెండు లోక్ సభ స్థానంలో ఒక స్థానాన్ని కూడా వైసీపీ గెలుచుకుపోయింది. అనంతపురంజిల్లాలో ధర్మవరం, గుంతకల్లు, మడకశిర స్థానాల్లో కొన్ని సందర్భాల్లో వైసీపీ ముందంజలో ఉన్నప్పటికీ చివరికి సైకిల్ స్పీడుకు ఫ్యాన్‌తునకలైంది. మడకశిర శాసనసభ స్థానంలో తక్కువ ఓట్లతో (వందల్లో) టిడిపి అభ్యర్థి ఎంఎస్.రాజు అతి కష్టం మీద గెలవడం విశేషం. ధర్మవరంలో బిజెపి అభ్యర్థి సత్యకుమార్ దాదాపు 4138 ఓట్లతో గెలుపొందడం విశేషం. ధర్మవరం స్థానంలో మొదటి నుంచి ఆధిక్యతలో ఉన్న వైసీపీ సిట్టింగ్ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ఓట్ల లెక్కింపు చివరికి వచ్చే సరికి పరాజయం తప్పలేదు. రాష్ట్ర నిధులతోపాటు ఎక్కువగా కేంద్ర నిధులు కూడా తీసుకొచ్చి అనంతపురం నగరాన్ని ఆదర్శంగా తీర్చి దిద్దిన వైసీపీ సీనియర్‌నేత అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి టిడిపి హవాలో ఓటమి తప్పలేదు. దీన్ని బట్టి టిడిపి గాలి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఈ ఎన్నికల్లో మాజీ మంత్రులు కాలవ శ్రీనివాసులు, పరిటాల సునీత, రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్, ఉరవకొండ ఎ మ్మెల్యే పయ్యావుల కేశవ్, మాజీ ఎమ్మెల్యేకందికుంట వెంకట ప్రసాద్, మాజీ మంత్రి గుమ్మనూరు జయరాం, ప్రముఖ కాంట్రాక్టర్ సురేంద్రబాబు, విద్యా వేత్త పల్లె సింధూర రెడ్డి లాంటి హేమ హేమాలు గెలుపొందిన విశేషం. నువ్వానేనా రీతిలో పోటీ జరిగిన

మిగతా 4లో...

## అనంతపురం జిల్లాలో గెలిచిన అభ్యర్థుల మెజార్టీలు ఇవే



అనంతపురం లోకసభ అభ్యర్థిగా విజయం సాధించినట్లు డిక్లరేషన్ ఫారం అందుకుంటున్న టిడిపి అభ్యర్థి అంబికా లక్ష్మీనారాయణ

**అనంతపురం, జూన్ 4 ప్రభాతవార్త బ్యూరో**

అనంతపురం జిల్లాలోని 8 శాసనసభస్థానాల్లో టిడిపి అభ్యర్థులే విజయం సాధించి చరిత్ర సృష్టించారు. ఆయా నియోజకవర్గాల్లో గెలిచిన అభ్యర్థుల మెజార్టీ వివరాలు ఇలా వున్నాయి. ఉరవకొండ శాసనసభస్థానంలో టిడిపి అభ్యర్థి పయ్యావుల కేశవ్ వైసిపి అభ్యర్థి విశ్వేశ్వర్‌రెడ్డిపై 21,704 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ఈ స్థానంలో టిడిపి అభ్యర్థికి 1,02,046 ఓట్లు రాగా వైసిపి అభ్యర్థికి 80,342 ఓట్లు వచ్చాయి. తాడిపత్రి స్థానంలో టిడిపి అభ్యర్థి జె.సి అశ్మిత్‌రెడ్డి వైసిపి అభ్యర్థి కేతిరెడ్డి పెద్దారెడ్డిపై 27,731 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ఈ స్థానంలో టిడిపి అభ్యర్థికి 1,13,755 ఓట్లు రాగా వైసిపి అభ్యర్థికి 86,024 ఓట్లు వచ్చాయి. శింగనమల (ఎస్‌సి) స్థానంలో టిడిపి అభ్యర్థి బండారు శ్రావణిశ్రీ వైసిపి అభ్యర్థి వీరాంజనేయులుపై 8,788 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ఈ స్థానంలో టిడిపి అభ్యర్థికి 1,02,957 ఓట్లు రాగా వైసిపి అభ్యర్థికి 94,169 ఓట్లు వచ్చాయి. అనంతపురం అర్బన్ స్థానంలో టిడిపి అభ్యర్థి దగ్గుబాటి ప్రసాద్ వైసిపి అభ్యర్థి అనంత వెంకటరామిరెడ్డిపై 23,023 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ఈ స్థానంలో టిడిపి అభ్యర్థికి 1,03,334 ఓట్లు రాగా వైసిపి అభ్యర్థికి 80,301 ఓట్లు వచ్చాయి. కళ్యాణదుర్గం స్థానంలో టిడిపి అభ్యర్థి సురేంద్రబాబు వైసిపి అభ్యర్థి తలారి రంగయ్యపై 37,734 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ఈ స్థానంలో టిడిపి అభ్యర్థికి 1,18,875 ఓట్లు రాగా వైసిపి అభ్యర్థికి 81,104 ఓట్లు వచ్చాయి. రాప్తాడు స్థానంలో టిడిపి అభ్యర్థి పరిటాల సునీత వైసిపి అభ్యర్థి

మిగతా 3లో...

## ఉమ్మడి అనంతపురం జిల్లా నుంచి మంత్రి పదవులు ఎవరికో..?

- ఆశల పల్లకిలో టిడిపి నేతలు - కూర్పు కష్టంగా ఉంటుందా..?



పయ్యావుల కేశవ్



కందికుంట వెంకట ప్రసాద్



కాలవ శ్రీనివాసులు



పరిటాల సునీత



సురేంద్రబాబు



పల్లె సింధూర



సత్యకుమార్

**అనంతపురం, జూన్ 4 ప్రభాతవార్త బ్యూరో**

ఉమ్మడి అనంతపురం జిల్లాలో టిడిపి కూటమి క్లీన్ స్వీప్ చేసిన నేపథ్యంలో చంద్రబాబు నాయుడు క్యాబినెట్‌లో జిల్లా నుంచి ఎవరికి మంత్రిపదవులు దక్కుతాయో అన్నది ఆసక్తిగా చర్చ జరుగుతోంది. శ్రీ సత్యసాయి జిల్లా నుంచి ఒకరికి, అనంతపురం జిల్లా నుంచి ఒకరికి మంత్రి పదవి తప్పక దక్కే అవకాశం ఉంది. ధర్మవరం నుంచి బిజెపి తరపున ఆ పార్టీ కీలక నేత సత్యకుమార్ పోటీ చేసి గెలిచినందుకు సత్యకుమార్‌కు కూడా మంత్రి పదవిని ఆశించే అవకాశం లేకపోలేదు. టిడిపి ప్రభుత్వంలో జనసేనతోపాటు బిజెపి చేరితే సత్యకుమార్ కూడా మంత్రి పదవి రేసులో ఉంటారు. ఇదే సమయంలో ఉమ్మడి అనంతపురం జిల్లా టిడిపి తరపున సీనియర్ నేతలు కూడా గెలవడంతో మంత్రి పదవులుపై ఎక్కువగా ఆశలు పెట్టుకున్నారు. టిడిపి తరపున రెండు మంత్రి పదవులు కూడా జిల్లాకు దక్కే అవకాశాలు ఉన్నాయి. ఇందులో భాగంగా అనంతపురం జిల్లా నుంచి ఉరవకొండ సీనియర్ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్, మాజీ మంత్రులు కాలవ శ్రీనివాసులు, పరిటాల సునీత, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే, పారిశ్రామికవేత్త అమిలినేని సురేంద్రబాబులలో ఒకరికి మంత్రి పదవి, ఒకరికి స్పీకరు లేదా ప్రభుత్వ విప్ పదవి దక్కే అవకాశ: ఉంది అని చర్చ సాగుతోంది. ఉరవకొండ స్థానంలో టిడిపి తరపున గెలుపొందిన పయ్యావుల కేశశ్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. ఉరవకొండలో టిడిపి తరపున కేశవ్ గెలిచినప్పుడల్లా రాష్ట్రంలో టిడిపి ప్రతిపక్షంలో ఉంటూ వస్తోంది. ఈ పరిస్థితుల్లో కేశవ్ మంత్రి పదవికి దూరమవుతూ వస్తున్నారు. ఇప్పుడు ఉరవకొండ స్థానం నుంచి పయ్యావుల కేశశ్ గెలవడంతోపాటు రాష్ట్రంలో టిడిపి అధికారంలో రావడంతో కేశవ్ పేరు

మిగతా 3లో...

## శ్రీసత్యసాయిజిల్లాలో కూటమి క్లీన్ స్వీప్...కుదేలైన వైసిపి...

- అంచనాలకు మించి తారుమారైన ఫలితాలు

**శ్రీసత్యసాయిజిల్లా, జూన్ 04, ప్రభాతవార్త ప్రతినిధి:**

ఎన్నో అంచనాలతో ఎప్పుడెప్పుడా అని ఎదురుచూసిన 2024 సార్వత్రిక ఎన్నికల ఫలితాల్లో శ్రీసత్యసాయి జిల్లా నందు తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి క్లీన్ స్వీప్ చేయడంతో వైసిపి కుదేలైంది. ఎవరి అంచనాలకు అందని విధంగా శ్రీసత్యసాయి జిల్లాలో 06 అసెంబ్లీ, ఒక పార్లమెంట్ స్థానాలను తెదేపా కూటమి

మిగతా 4లో...




కలెక్టర్ చేతుల మీదుగా డిక్లరేషన్ అందుకుంటున్న హిందూపురం ఎంపి అభ్యర్థి బి.కె.పార్థసారథి

## అనంతపురం అర్బన్ స్థానంలో టిడిపి అభ్యర్థి దగ్గుపాటి ఘన విజయం

**అనంతపురం అర్బన్, జూన్ 4 ప్రభాతవార్త**

అనంతపురం అర్బన్ స్థానంలో టిడిపి అభ్యర్థి దగ్గుపాటి వెంకట ప్రసాద్ వైసీపీ అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డిపై ఘనవిజయంసాధించారు. అనంతపురం అర్బన్ స్థానంలో టిడిపి అభ్యర్థి దగ్గుపాటి వెంకటప్రసాద్ 23,023 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. టిడిపి అభ్యర్థి దగ్గుపాటి గెలిచిన తర్వాత అనంతపురం నగరంలో ప్రధాన వీధుల గుండా టిడిపి నాయకులు కార్యకర్తలతో కలిసి ప్రదర్శన నిర్వహించారు. టిడిపి కార్యకర్తలు ఆనందంతో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ స్వరూప, టిడిపి నేతలు జెఎల్ మురళీ, సుధాకర్‌నాయుడు, అడ్వకేట్ ఆదెన్న, రాయల్ మురళీ తదితరులు పాల్గొన్నారు.



అధికారుల నుంచి డిక్లరేషన్ అందుకుంటున్న టిడిపి అభ్యర్థి దగ్గుపాటి ప్రసాద్




డిక్లరేషన్ అందుకుంటున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

## రాప్తాడులో రికార్డు స్థాయిలో మెజార్టీతో విక్టరీ

- అంబరాన్నంటిన సంబరాలు.. జన సంద్రంగా మారిన పరిటాల నివాసం

**అనంతపురం, జూన్ 4 ప్రభాతవార్త బ్యూరో**

కనకు ఓటమి అంటే ఏంటో తెలియదని, మాజీ మంత్రి పరిటాల సునీత మరోసారి నిరూపించుకున్నారు. సార్వత్రిక ఎన్కిల్లో తిరుగులనని విజయంతో తనకు సాటే లేదని చాటారు. రాప్తాడు నియోజకవర్గంలో రికార్డు స్థాయిలో మెజార్టీ 23,500 ఓట్లతో టిడిపి అభ్యర్థి పరిటాల సునీత వైసిపి అభ్యర్థి ప్రకాష్‌రెడ్డిపై గెలుపొంది తెలుగుదేశం పతాకాన్ని సగర్వంగా ఎగురవేశారు. తన కుమారులు పరిటాల శ్రీరామ్, పరిటాల సిద్దార్థళతో కలసి కౌంటింగ్ కేంద్రానికి వెళ్లి ఆమె డిక్లరేషన్ ఫామ్ అందు కున్నారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా ఐదేళ్ల అరాచక పాలనకు

మిగతా 4లో...



జాయింట్ కలెక్టర్, ఆర్వో కేతన్‌గార్గ్ నుంచి గెలుపు డిక్లరేషన్ అందుకొంటున్న ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్

## ఉరవకొండలో పయ్యావుల కేశవ్ జయకేతనం..!

- 21,704 ఓట్ల రికార్డు మెజార్టీతో ఘన విజయం
- నియోజకవర్గం నుండి 5వ సారి గెలుపొందిన కేశవ్

**ఉరవకొండ, జూన్ 4 ప్రభాతవార్త**

ఉరవకొండ అసెంబ్లీ స్థానం నుండి తెలుగుదేశం పార్టీ (ఎన్డీఏ కూటమి) అభ్యర్థి పయ్యావుల కేశవ్ విజయకేతనం ఎగురవేశారు. ఆయన తన సమీప ప్రత్యర్థి, వైఎస్సార్‌సీపీ అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డిపై 21,704 ఓట్ల రికార్డు మెజార్టీ సాధించి చరిత్రను తిరగరాశారు. జిల్లా కేంద్రం అనంతపరంలోని జేఎన్‌టీయూలో మంగళవారం ఓట్ల లెక్కింపు కొనసాగగా ఊహించిన సమయంకంటే ముందే, గతానికి భిన్నంగా మధ్యాన్నం ఒంటి గంటకే

మిగతా 3లో...

## బాలయ్య హ్యాట్రిక్

- 32,597 ఓట్ల మెజార్టీతో ఘనవిజయం

**హిందూపురం, జూన్ 4 ప్రభాతవార్త**

సినిమారంగంలో హ్యాట్రిక్‌లు కొట్టిన నందమూరి బాలకృష్ణ రాజకీయాల్లో కూడా మూడుమార్లు వరుసగా హిందూపురం ఎమ్మెల్యేగా గెలిచి హ్యాట్రిక్ సాధించారు. రాష్ట్ర వ్యాప్తంగా టిడిపి కూటమి అభ్యర్థులు రోడ్డు రోలర్ మెజార్టీతో గెలుపొందిన నేపథ్యంలో హిందూపురంలో బాలయ్య విక్టరీ సాధించి కంచుకోట అని మరోమారు నిరూపించారు. 19 రౌండ్ల లెక్కింపులో అన్నింటిలోను బాలయ్య పైచేయి సాధించడం

మిగతా 4లో...



అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే బాలయ్య

## కదిరి ప్రజల ఆదరాభిమానాలే నన్ను విజయ తీరానికి చేర్చాయి

- కదిరి తాజా ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్

**కదిరి, జూన్ 4 ప్రభాతవార్త**

కదిరి నియోజకవర్గ ప్రజల ఆధరాభిమానాలు వారి ఆశీస్సులు, ముఖ్యంగా టిడిపి, జనసేన బిజెపి కూటమి నాయకులు, కార్యకర్తలు ఎనలేని కృషి నన్ను విజయ తీరం వైపు అడుగులు వేసేలా దోహదపడ్డాయని కదిరి తాజా ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ స్పష్టం చేశారు. ఇందులో భాగంగా మంగళవారం జరిగిన ఓట్ల లెక్కింపు ప్రక్రియలో తన సమీప వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి మగ్బుల్ బాషాపైన 6625 ఓట్ల మెజార్టీతో కందికుంట గెలుపొందారు. పడి లేచే కడలి తరంగంలా, ఉప్పెన లాంటి నియోజకవర్గ ప్రజల సునామీ

మిగతా 3లో...

డిక్లరేషన్‌ఫారం అందుకుంటున్న ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్






## పుట్టపర్తిలో పల్లె సింధూర ఘన విజయం

-నియోజకవర్గ మొదటి మహిళా ఎమ్మెల్యేగా పల్లె సింధూర

**పుట్టపర్తి రూరల్ జూన్ 04 ప్రభాతవార్త**

పుట్టపర్తి నియోజకవర్గంలో పల్లె సింధూరరెడ్డి ఘన విజయాన్ని దక్కించుకుంది. మంగళవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా వెలువడిన ఎన్నికల ఫలితాలలో పుట్టపర్తి నియోజకవర్గ ఉమ్మడి టిడిపి అభ్యర్థి పల్లె సింధూరరెడ్డి తమ ప్రత్యేర్థి అయిన దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి పై 9870 ఓట్ల మెజారిటీతో ఘన విజయం సాధించింది. పుట్టపర్తి నియోజకవర్గంలో మొత్తం

మిగతా 3లో...

డిక్లరేషన్‌ను చూపుతున్న పుట్టపర్తి ఎమ్మెల్యే అభ్యర్థి పల్లె సింధూర,మాజి మంత్రి పల్లె



సంబరాలు చేసుకుంటున్న టిడిపి శ్రేణులు

## ఎమ్మెల్యేగా బండారు శ్రావణిశ్రీ విజయం

- మరోసారి నిరూపించిన శింగనమల సెంటిమెంట్

**శింగనమల, జూన్ 4 ప్రభాతవార్త**

శింగనమల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా బండారు శ్రావణిశ్రీ ఘన విజయం సాధించారు. నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా తన సమీప అభ్యర్థి వీరాంజినేయులుపై దాదాపు 8,788 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. బండారు శ్రావణిశ్రీకి 1,02,957 ఓట్లు రాగా, తన సమీప అభ్యర్థికి 94,169 ఓట్లు వచ్చాయి. విజయం సాధించిన బండారు శ్రావణిశ్రీని టిడిపి నాయకులు, కార్యకర్తలు అభినందించారు. ఈ సందర్భంగా

మిగతా 4లో...

## కళ్యాణదుర్గం ఎమ్మెల్యేగా ఘన విజయం సాధించిన అమిలినేని సురేంద్రబాబు

-తొలిరౌండు నుండి తగ్గని అధిక్యత-భారీ మెజారిటీ 37,775 ఓట్ల అధిక్యత
-అమిలినేని విజయం పట్ల టిడిపిలో నూతనోత్సాహం

**కళ్యాణదుర్గం, జూన్ 4 ప్రభాతవార్త**

కళ్యాణదుర్గం టిడిపి,బిజెపి,జనసేన కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన ప్రముఖ కాంట్రాక్టర్, అభివృద్ధి స్ఫూర్తిదాత అమిలినేని సురేంద్రబాబు 37,775 భారీ ఓట్ల అధిక్యతతో విజయం సాధించారు. ఈ సందర్భంగా కళ్యాణదుర్గం రిటర్నింగ్ అధికారి రాణి సుస్మిత నుండి డిక్లరేషన్ ఫారమ్ అందుకున్నారు. సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్‌లో తొలి రౌండు నుండి అధిక్యత కనబరుస్తూ

మిగతా 4లో...

కళ్యాణదుర్గం ఎమ్మెల్యేగా అర్‌ఓ నుండి డిక్లరేషన్ ఫారమ్ అందుకుంటున్న దృశ్యం



## గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యేగా గుమ్మనూరు జయరాం

- వైకాపా అభ్యర్థి వైవిఆర్‌పై 6826 ఓట్ల మెజార్టీతో గెలుపు
- చరిత్ర పునరావృతం చేసిన గుమ్మనూరు జయరాం

**గుత్తి, జూన్ 4 ప్రభాతవార్త**

అనంతపురం జిల్లాలోని గుంతకల్లు నియోజకవర్గంలో మాజీ మంత్రి గుమ్మనూరు జయరాం తన సమీప ప్రత్యర్థి సిట్టింగ్ ఎమ్మెల్యే వైకాపా అభ్యర్థి వై.వెంకటరామి రెడ్డిపై 6826 ఓట్ల మెజార్టీతో గెలుపొంది చరిత్రను మరోదఫా పునరావృతం గావించారు. మొదటిసారి ఎమ్మెల్యేగా గెలిచిన వ్యక్తి మరోదఫా గెలవరన్న నానుడి నిజం చేస్తూ గుంతకల్లులో ఏ పార్టీ గెలిస్తే ఆ పార్టీ అధికారంలోకి వస్తుందన్న నానుడి నిజం చేస్తూ గుమ్మనూరు జయరాం

మిగతా 3లో...



గుమ్మనూరు జయరాం డిక్లరేషన్ ఫారం అందుకుంటున్న దృశ్యం

## పెనుకొండ కోటకు రాణి సవిత




డిక్లరేషన్ అందుకుంటున్న సవిత

-అత్యధిక మెజార్టీతో విజయం - సంబరాలు చేసుకున్న తెదేపా శ్రేణులు

**పెనుకొండ జూన్04 ప్రభాతవార్త**

కంచుకోటపై తెలుగుదేశం జెండా ఎగిరింది. పెనుకొండ కోటకు రాణిగా సవిత ఎన్నికైయ్యారు. వైఎస్సా ఆర్ సీసీ అభ్యర్థి ఉషశ్రీ పై అత్యధిక మెజార్టీతో విజయం సాధించి కంచుకోటను సవిత స్వాధీనం చేసుకుంది. సమీప ప్రత్యర్థి ఉషశ్రీ పై 33వేల629 ఓట్లు మెజార్టీతో ఘనవిజయం సాధించారు. ఆర్వో అపూర్వభరత్ నుంచి సవిత డిక్లరేషన్‌ను అందుకున్నారు. తెలుగుతమ్ముళ్ళు పెద్ద ఎత్తున బాణా సంచాలు కాల్చి సంబరాలు చేసుకున్నారు. మొదటి రౌండ్ నుంచే అధిక్యత సాధించి 19 రౌండ్లుకు ఈ మెజార్టీ సాధించారు. మూడో రౌండు ముగిసే సమయానికే వైకాపా ఓటమి ఖరారైంది. దీంతో

మిగతా 3లో...



డిక్లరేషన్‌ఫాంను అందుకుంటున్న ఎమ్మెల్యే సత్యకుమార్

## కూటమి అభ్యర్థి సత్యకుమార్ యాదవ్ గెలుపు

- బిసి అభ్యర్థికి పట్టం కట్టిన ధర్మవరం నియోజకవర్గ ప్రజలు
- కేతిరెడ్డిని ధీటుగా ఎదుర్కొన్న సత్యకుమార్ యాదవ్..

**దర్మవరం రూరల్, జూన్ 4 ప్రభాతవార్త**

ధర్మవరం నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఎన్డీయే కూటమి అభ్యర్థి సత్యకుమార్ యాదవ్ అత్యధిక మెజార్టీతో గెలుపొందారు. మొత్తం ధర్మవరం నియోజకవర్గంలోని 21 రౌండ్లు ఉండగా, ఒకటవ రౌండ్ నుంచి 10వ రౌండ్ వరకు వైఎస్‌ఆర్‌సిపి ఎమ్మెల్యే కేతిరెడ్డి మెజార్టీలో ఉన్నారు. 11వ రౌండ్ చివరికి చేరుకున్నప్పటికీ మెజార్టీ నుంచి 21వ రౌండ్ వరకు మెజార్టీతో ఉండడమే కాకుండా సత్యకుమార్ యాదవ్ విజయాన్ని చేజిక్కించుకున్నారు. 50 సంవత్సరాల తర్వాత బిసి అభ్యర్థికి నియోజకవర్గ ప్రజలు పట్టం

మిగతా 3లో...

## భారీగా కర్ణాటక మద్యం పట్టివేత

- కర్ణాటక నుండి అనంతపురంకు అక్రమంగా తుఫాన్ వాహనంలో తరలిస్తూ పట్టుబడిన వైనం....
- జిల్లా ఎస్పీ ఆదేశాలతో ఒకరి అరెస్టు, 45బాక్సుల కర్ణాటక మద్యం, తుఫాన్ వాహనం స్వాధీనం...
- రాయదుర్గం సెబ్ సీఐతో కలిసి వివరాలు వెల్లడించిన సెబ్ అదనపు ఎస్పీ జి.రామకృష్ణ....

గుమ్మఘట్ట, జూన్ 04 ప్రభాతవార్త:



స్వాధీనం చేసుకున్న మద్యంను చూపుతున్న పోలీసులు

జిల్లా ఎస్పీ గౌతమిశాలి ఐపిఎస్ ఆదేశాల మేరకు, సెబ్ అదనపు ఎస్పీ జి. రామకృష్ణ పర్యవేక్షణలో రాయదుర్గం సెబ్ సీఐ మురళీమోహన్ ఆధ్వర్యంలో సెబ్ పోలీసులు భారీగా కర్ణాటక మద్యం పట్టుకున్నారు. కణేకల్లు మండల కేంద్రానికి చెందిన వెంకట నారాయణరెడ్డి(46)ని పక్కా రాబడిన సమాచారంతో మంగళవారం తెల్లవారుజామున 4గంటల ప్రాంతంలో సీఐ బృందం మండలంలోని గొల్లపల్లి శివార్లల్లో అరెస్టు చేశారు. ఓనర్ కమ్ డ్రైవర్ అయిన ఇతను తుఫాన్ వాహనంలో కర్ణాకలో రాంపురం నుండి అక్రమంగా అనంతపురంకు తరలిస్తున్న 45బాక్సుల కర్ణాటక మద్యంను వాహనంతో సహా సీజ్ చేశామన్నారు. ఈ 45బాక్సుల్లో 4,320కర్ణాటక టెట్రా ప్యాకెట్లు ఉన్నాయన్నారు. కర్ణాటకలో తక్కువ ధరలకు కొనుగోలు చేసి అనంతపురంలో అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు విచారణలో వెల్లడైందన్నారు. ఇతనిపై ఇదివరకే కణేకల్లు, కళ్యాణదుర్గంలో కేసులు ఉన్నాయన్నారు. మంగళవారం జరిగిన దాడుల్లో సీఐ తో పాటు ఏఎస్సై షఫీ, కానిస్టేబుళ్లు ఇమ్రాన్‌బాషా, శివయ్యలను సెబ్ అదనపు ఎస్పీ అభినందించారు.

## లేపాక్షిలో టిడిపి విజయోత్సవ వేడుకలు

లేపాక్షి, జూన్ 4 ప్రభాతవార్త



ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద సంబరాలు చేసుకుంటున్న మండల కన్వీనర్, తేదేపా శ్రేణులు

రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ, జనసేన, బిజెపి కూటమి అత్యధిక స్థానాల్లో భారీ మెజార్టీ సాధించడంతో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ జయప్ప ఆధ్వర్యంలో మండల కేంద్రమైన లేపాక్షిలో విజయోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కన్వీనర్ జయప్ప తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం స్థానిక బస్టాండ్‌లో వున్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు బాణసంచా పేల్చి ఘనంగా తెలుగుదేశం పార్టీ విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఊరేగింపుగా నందమూరి తారకరామారావు విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కన్వీనర్ మాట్లాడుతూ వైసిపి అవలంభించిన ప్రజావ్యతిరేక విధానాలతోనే ఓటమికి గురైందన్నారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా గతంలో అమలు చేసిన సంక్షేమ పథకాల వల్లనే విజయం సాధించిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి ఆనంద్‌కుమార్, వెచ్చం రవీంద్రనాథ్, కొండూరు ప్రభాకర్‌రెడ్డి, అంగడి అంజి, షెక్షావలి, డైరీ శ్రీరాములు, జయరాం, బుల్లెట్ రవి, ఎన్‌బికె మూర్తి, గోవిందు, చిన్నఓబన్న, ఎంపిటిసి లలితమ్మ, అరుణ, జనసేన మండల కన్వీనర్ బాలాజీ, లేపాక్షి మండల టిడిపి నాయకులు, జనసేన నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## సంబరాల్లో బండి యువ సైన్యం....

డి.హీరేహాళ్, జూన్ 04 ప్రభాతవార్త:



టపాసులు కాలుస్తున్న బండి యువసైన్యం...

రాయదుర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కాలవ శ్రీనివాసులు, తెదేపా అనంత పార్లమెంటు అభ్యర్థి అంబికా లక్ష్మీనారాయణలు ఆదిత్యం కొనసాగింపుతో రాయదుర్గం పట్టణంలోని లక్ష్మీ బజారులో బండి యువ సైన్యం టపాసులు కాల్చి సంబరాలు జరుపఉకున్నారు. మంగళవారం అనంతపురం జేఎన్టీయులో జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు సందర్భంగా రాయదుర్గం నియోజకవర్గం సంబధించి 11వ రౌండ్ పూర్తి కాగానే కాలవకు 14725ఆదిత్యంలో కొనసాగుతూ ఉండడంతో రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప ఆదేశాల మేరకు యువ సైన్యంలోసని పలువురు వ్యాపారులు, న్యాయవాధులు, హమాలీలు ఈ సంబరాల్లో పాల్గొన్నారు. బండి యువ సైన్యం ఆ సేవా సమితి ఉపాధ్యక్షుడు మలకన్న, కార్యదర్శి బండి చంద్రశేఖర్‌ల ఆధ్వర్యంలోని లక్ష్మీబజార్లో లక్ష్మినారాయణ హమాలీ యూనియన్ సంఘం సభ్యులతో కలిసి కాలవ, అంబికకు మద్దతుగా సంబరాలు జరుపుకున్నారు. కాలవ మొదటి రౌండ్ నుంచే వైకాపా అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి పై అదిక్యం కనపరుస్తున్నారని బండి సైన్యం సంబరాల్లో మునిగితేలారు. ఈ సంబరాల కార్యక్రమంలో సేవా సమితి మీడియా సలహాదారులు తలారి మల్లయ్య, బోయపాటి ప్రకాష్, సభ్యులు గుండు మేస్త్రీ మారెన్న, మేస్త్రీ ఎర్రిస్వామి, తిప్పేస్వామి, హనుమంతు, మిత్రులు న్యాయవాధులు జి.లోకానంద, సూర్య జాన్సన్, నరసింహరావు, రఘు నాయక్, చిరు వ్యాపారి గాజుల భీమరాజులు తదితరులు పాల్గొన్నారు.

## చరిత్రలో రికార్డు సృష్టించిన ఘనత టిడిపిదే....

గుమ్మఘట్ట, జూన్ 04 ప్రభాతవార్త:



కాలవ శ్రీనివాసులకు అభినందనలు తెలుపుతున్న కాలవ సన్నన్న తదితరులు

ఎన్నికల ఫలితాలు నేపధ్యంలో 41,659వేలు మెజారీటితో గెలుపొందిన కాలవ శ్రీనివాసులు ను క్లస్టర్ ఇన్‌చార్జ్ కాలవ సన్నన, 75 వీరాపురం సర్పంచ్ నాగరాజు, బేలోడు సంజీవలు కలిసి గెలుపొందిన కాలువ శ్రీనివాసులకు హృదయపూర్వకంగా అభినందనలు తెలిపారు. మండల ప్రజలందరికి, నమ్మకంతో నాకు ఓటున్ల వేసిన ప్రతి ఒక్క ఓటరు మహాశయులకు, పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, ప్రతి ఒక్కరికి ప్రత్యేకంగా క్లస్టర్ ఇన్‌చార్జ్ కాలవ సన్నన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాల్లో గెలుపుఓటములు సహజమని, అయితే ఎన్నడూ లేనివిధంగా చరిత్రలో రికార్డు సృష్టించిన విధంగా ఎన్నికల ఫలితాలు రావడం విశేషమన్నారు. మండల ప్రజలు ఓట్లు వేసిన ప్రతి ఒక్కరికి కూడా తెలుగుదేశం పార్టీని ఎన్డీఏ కూటమి అండగా వుంటూ ప్రజాసేవలో మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందన్నారు. ప్రజలు సమస్యల కోసం పోరాడుతుందని, ప్రతి పేదవాడి గుండె చప్పుడు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు అని రాష్ట్ర ప్రజలు నారా చంద్రబాబునాయున్ని ఆశీర్వదించారన్నారు. అత్యధికంగా రికార్డు స్థాయిలో ఎన్డీఏ కూటమి అధికారంలోకి రావడానికి రాష్ట్ర ప్రజలు దీవించినందుకు ప్రతి ఒక్కరికి అండా ఉంటామని, కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యకర్తకు ఏ సమస్య వచ్చినా అందుబాటులో తెదేపా ప్రభుత్వం అండగా ఉంటుందని ప్రజలందరికి కృతజ్ఞతలు తెలిపారు.

## టిడిపి విజయోత్సవ వేడుకలు



బాలకృష్ణకు స్వీట్ తినిపిస్తున్న అంజనప్ప



భారీ కేక్‌ను కట్‌చేస్తున్న దృశ్యం

హిందూపురం, జూన్ 4 ప్రభాతవార్త

నందమూరి బాలకృష్ణ ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలవ దంతో ఆ పార్టీ నాయ కులు మంగళవారం విజయోత్సవ వేడుక లను జరుపుకున్నారు. ఆ పార్టీ జిల్లా అధ్య క్షులు వడ్డే అంజనప్ప, డిఇ రమేష్ బాలకృష్ణకు మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. సాయంత్రం పార్టీ కార్యాలయంలో మంగేష్ నేతృత్వంలో 60 కిలోల కేక్ కట్ చేసి జై బాలయ్య అంటూ నినాదాలు చేశారు. పట్టణంలోని వివిధ సర్కిళ్లలో పెద్దఎత్తున బాణసంచా పేల్చి పార్టీ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కార్యదర్శులు డాక్టర్ సురేంద్ర, శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు జెవి వెంకటస్వామి, రెడ్డప్ప, మున్సిపల్‌కౌన్సిలర్లు రాఘవేంద్ర, సతీష్‌కుమార్, తదితరులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## వైకాపా కార్యకర్తలకు అండగా ఉంటా... మెట్టు

రాయదుర్గం, జూన్ 04 ప్రభాతవార్త:



మెట్టు గోవిందరెడ్డి

వైయస్ఆర్‌సీపీ కార్యకర్తలకు ఏ సమస్య వచ్చినా నేను అందుబాటులో ఉంటానని, ఏ కష్టం వచ్చినా నాతో పాటు ప్రతి కార్యకర్త వెన్నుదన్నుగా ఉంటూ కలిసి కొనసాగుదా మని వైయస్ఆర్‌సీపీ నియోజకవర్గం వైసీపీ అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేశారు. వైయస్ఆర్‌సీపీ పార్టీకి అండ దండగా వుంటూ నాతో కలిసి నడిచిన కుటుంబ సభ్యులకు, నాయకులకు, అభిమానులకు, కార్యకర్తలకు ప్రతి ఒక్కరికి నా యొక్క ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నా నన్నారు. రాజకీయాల్లో గెలుపు ఓటములు సహజమని, కావున ఎవ్వరూ కూడా నిరుత్సాహ పడకుండా మనకు ఓటున్ల వేసిన ప్రతి ఒక్కరికి కూడా అండగా ఉంటూ ప్రజాసేవలో కొనసాగుదామని పిలుపునిచ్చారు.

## వెస్ట్ కోడిపల్లిలో పగిలిన శ్రీరామిరెడ్డి పైప్‌లైన్ పట్టించుకొని అధికారులు

బ్రహ్మసముద్రం ఏప్రిల్ 04 ప్రభాతవార్త,



పగిలిన శ్రీరామిరెడ్డి పైప్‌లైన్

మండంలోని పడమటి కోడిపల్లిలో శ్రీరామిరెడ్డి ట్యాంక్‌వద్ద పైప్‌లైన్ పగిలి నీరువృధాకావడమే కాకుండా నీరు వీదులవెంట వెళ్ళడంతో బురదమయంగా మారిందరి ప్రజలు వాపోతున్నారు. పైప్‌లైన్ పగిలి వారం కావస్తున్నా శ్రీరామిరెడ్డి తాగునీరు అధికారుల స్పందించకపోవడంతో కాలనీ బురదమయంగా మారింది తాగునీరు వృధా అవుతున్నా అధికారులకు పట్టదాఅని ప్రజలు వాపోతున్నారు.

## తెదేపా శ్రేణుల్లో అంభరాన్ని అంటిన సంభరాలు

-మండల నాయకులకు కార్యకర్తలకు ప్రజలకు ధన్యవాదాలు తెలిపిన కన్వినర్ శ్రీరాములు

బ్రహ్మసముద్రం ఏప్రిల్ 04 ప్రభాతవార్త,



తెదేపా కన్వినర్ శ్రీరాములు

కళ్యాణదుర్గం తెలుగుదేశంపార్టీ, జనసేనా,బీజేపి ఉమ్మడి అభ్యర్థి అమిలినేని సురే ంద్రబాబు ఎన్నికల్లో 37734 ఓట్ల మెజారిటీతో గెలుపొందడంతో మండలంలోని తెదేపా శ్రేణుల్లో సంభరాలు అంబరాన్ని అంటాయి ప్రతి గ్రామంలో టపాసులు కాల్చి సంభరాలు జరుపుకొన్నారు. మండలం మెత్తంమీద 6వేలపై చిలుకు మెజారిటీ అందించిన మండల ప్రజానికానికి, తెదేపానాయకులకు, కార్యకర్తలకు బ్రహ్మసముద్రం తెలుగుదేశంపార్టీ మండల కన్వినర్ శ్రీరాములు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## కూటమి గెలుపుతో అంబరాన్నంటిన సంబరాలు

శెట్టూరు, జూన్ 4 ప్రభాతవార్త



డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న నాయకులు

నేడు వెలువడిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల ఫలితాల్లో కూటమి అఖండ విజయ దుంబి మోగించడంతో మండలంలోని కూటమి కార్యకర్తలు అభిమానులు భారీ ఎత్తున విజయోత్సవాలు జరుపుకున్నారు. బాణసంచా పేలుస్తూ ఒకరినొకరుమిఠాయిలు తినిపించుకుంటూ భారీ ఎత్తున వీధుల గుండా ర్యాలీ లో నిర్వహిస్తూ విజయోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. అంచనాలను తలకిందులుగా చేసి విజయదుందుబి మోగించిన కూటమికి శుభాకాంక్షలు తెలిపారు.

## ఉరవకొండ నియోజకవర్గ అభివృద్ధికి తొలి కూలీగా పనిచేస్తా..!

- ప్రజాస్వామ్య చరిత్రలో శిలా శాసనంతో లిఖించబడ్డ తీర్పు రాష్ట్ర ప్రజలిచ్చారు
- దుర్మార్గులకు, నిరంకుశ పాలన, అణచివేతలకు ఏగతి పడుతుందో రుజువైంది
- చంద్రబాబు నాయకత్వంపై ప్రజల నమ్మకంతో టీడీపీ సునామీ కొనసాగింది
- విజయం అనంతరం మీడియాతో ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్



విజయం అనంతరం మీడియాతో మాట్లాడుతున్న ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్

ఉరవకొండ, జూన్ 4 ప్రభాతవార్త

ఉరవకొండ నియోజకవర్గ అభివృద్ధికి తాను తొలి కూలీగా పనిచేస్తానని, పనిచేస్తూనే ఉంటానని ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. 1994 రిపీట్ 2024 అనేది ఒక్క ఉరవకొండ లోనే కాదు అది రాష్ట్రంలోనూ రిపీట్ అవుతుందని చంద్రబాబు ఉరవకొండకు వచ్చిన సమయంలోనూ అన్నారన్నారు. 1994లో నాడు కాంగ్రెస్ పార్టీకు ఏవిధంగా ప్రధాన ప్రతిపక్ష హోదా రాలేదు ఈరోజు కూడా రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్ష హోదాలేని పరిస్థితుల్లో జగన్మోహన్‌రెడ్డి పార్టీ ఉండిపోయిందన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలో టీడీపీ సునామీ కొనసాగిందని చంద్రబాబు నాయకత్వంమీద నమ్మకంతో ప్రజలు ప్రజాస్వామ్య చరిత్రలో శిలా శాసనంగా లిఖించదగ్గ తీర్పు ఇచ్చారన్నారు. జగన్మోహన్‌రెడ్డి అరాచన, దుర్మార్గపు, నిరంకుశ, అప్రజాస్వామిక పాలనపై ఎద విసిగి వేసారిపోయిన ప్రజానీకం ఈ రాష్ట్రం కోసం, తమ కుటుంబాలు, పిల్లల భవిష్యత్తు కోసం చంద్రబాబును సునామీలా గెలిపించారన్నారు. దుర్మార్గులకు ఏగతి పడుతుందో నిరంకుశ పాలన, అణచివేత, పెత్తందారితనాన్ని ప్రజల మీద, ప్రజాస్వామ్యంలో చూపిస్తే ప్రజలు ఏరంగా తీర్పు ఇస్తారో ఈ ఫలితాలు రుజులు చేశాయన్నారు. భారతదేశ చరిత్రలో ఈ తీర్పు శిలా శాసనంగా నిలుస్తుందన్నారు. హిట్లర్, ముస్సోలినీలను ప్రజలు క్షమించలేదని మోడ్రన్ ప్రజాస్వామ్య ముసుగు కప్పుకున్న హిట్లర్‌ను కూడా ప్రజలు క్షమించలేదనే తీర్పు భారతదేశ ప్రజాస్వామ్య చరిత్రలో మిగిలిపోతుందన్నారు. అనంతపురం జిల్లా ప్రజానీకం కూడా చంద్రబాబు గత పాలన, ఈ ఐదేళ్ళ దుర్మార్గపు జగన్ పాలనమీద, జిల్లాను నిర్లక్ష్యం చేసిన విధానం మీద ప్రజలిచ్చినటువంటి తీర్పుని అన్నారు. వైఎస్సార్‌సీపీకు ప్రధాన ప్రతిపక్ష హోదా కూడా లేకుండా పోయిందని ఎద్దేవాచేశారు. ప్రతి ఒక్కరూ బాధ్యతతో పనిచేస్తామన్నారు. తనకు గెలుపునందించిన ఉరవకొండ ప్రజానీకం, గెలుపుకోసం పనిచేసిన టీడీపీ కుటుంబ సభ్యులందరికీ కూడా రుణపడి ఉంటానని ప్రతిఒక్కరికీ శిరస్సు వంచి హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలుపుతున్నానని పయ్యావుల కేశవ్ అన్నారు.

# 1994 రిపీట్ 2024..!

- సెంటిమెంట్ బద్దలుకొట్టి చరిత్రను తిరగరాసిన పయ్యావుల కేశవ్ - ఇక్కడ-అక్కడ టీడీపీ గెలువడంతో కేశవ్‌కు మంత్రి పదవి..?

ఉరవకొండ, జూన్ 4 ప్రభాతవార్త



ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్

1994 షుడ్ బీ రిపీట్ 2024 అని ఎన్నికల ప్రచారంలో పదేపదే ధీమా వ్యక్తం చేసిన విధంగానే పయ్యావుల కేశవ్ ఉరవకొండ అసెంబ్లీ స్థానంనుండి అఖండవిజయం సాధించి రుజువు చేసి చూపించారు. దీంతో ఆయనకు మంత్రి కావడం ఖాయమని పరిశీలకులు చెబుతున్నారు. 1994లో రాజకీయాల్లోకి అరంగేట్రం చేసిన పయ్యావుల కేశవ్ తన సమీప ప్రత్యర్థి స్వతంత్ర్య అభ్యర్థిగా పోటీ చేసిన వై.శివరామిరెడ్డిపై 17,691 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. ఈ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ ఘోర పరాజయం చవిచూడగా తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చింది. 2024 జరిగిన ఎన్నికల్లో ఇప్పుడు తన సమీప ప్రత్యర్థి, వైఎస్సార్‌సీపీ అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డిపై 21,704 ఓట్ల మెజార్టీతో ఘన విజయం సాధించగా రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అఖండ విజయం సాధించి అధికారంలోకి రాగా అధికార వైఎస్సార్‌సీపీ ఘోర పరాజయం చవిచూడాల్సి వచ్చింది.

**మళ్లీ ఉరవకొండకు దక్కనున్న మంత్రి పదవి :** 1962లో నియోజకవర్గం ఏర్పడినప్పటి నుండి జనరల్ స్థానమైన ఈ నియోజకవర్గంలో హేమాహేమీలు ఎమ్మెల్యేలుగా గెలుపొందగా ముగ్గురికి మాత్రమే అమాత్య యోగం వరించింది. అనంతపురం జిల్లాకు చెందిన భారత రాష్ట్రపతి వరకు అత్యున్నత పదవి అలంకరించిన నీలం సంజీవరెడ్డి తరువాత జిల్లా నుండి మంత్రి పదవి పొందిన రెండోవ్యక్తికూడా నాడు ఉరవకొండ ఎమ్మెల్యేగా ఉన్న గుర్రం చిన్న వెంకన్న కావడం విశేషంగా చెప్పాలి. 1962లో జరిగిన ఎన్నికల్లో ఆయన స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి తన సమీప ప్రత్యర్థి ఇండిపెండెంట్ అభ్యర్థి దరూరు పుల్లయ్యపై విజయం సాధించగా 1967లో కాంగ్రెస్ పార్టీ టికెట్టుపై పోటీచేసి వరుసగా రెండోసారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఈక్రమంలోనే ఆయన 1969 నుండి 1971 వరకు ముఖ్యమంత్రి కాసు బ్రహ్మానందరెడ్డి మంత్రివర్గంలో రాష్ట్ర లఘు పరిశ్రమలశాఖా మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. ఆ తరువాత 1978లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ (ఐ) అభ్యర్థిగా పోటీచేసిన రాయల వేమన్న తన సమీప ప్రత్యర్థి కాంగ్రెస్ అభ్యర్థి పయ్యావుల వెంకటనారాయణపై గెలుపొంది 1982 నుండి 1983 వరకు దాదాపు 8 నెలలపాటు మున్సిపల్ శాఖా మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. 1985లో టీడీపీ తరుపున పోటీ చేసి కాంగ్రెస్ అభ్యర్థి వశికేరి గోపీనాథ్ గెలుపొందిన గుర్రం నారాయణప్ప 1987 నుండి 89 వరకు రాష్ట్ర పౌర సరఫరాల శాఖామంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. కాగా ఉమ్మడి ఉరవకొండ నియోజకవర్గానికి తొలి ఎమ్మెల్యే సందా నారాయణప్ప రాజ్యసభ సభ్యుడిగానూ ఖాదీ బోర్డు ఛైర్మెన్‌గా, రెండు సార్లు 1952, 1957లో జనరల్ అభ్యర్థిగా పోటీ చేసి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఈయన నీలం సంజీవరెడ్డికు అత్యంత సన్నిహితుడు కావడం విశేషం. ముగ్గురు తప్ప ఇప్పటి వరకు మరే ఇతర ఎమ్మెల్యేకు అమాత్య యోగం మాత్రం దక్కలేదు. ఉరవకొండ నియోజవర్గం ఏర్పడిన నాటి నుండి ఇప్పటివరకు జరిగిన ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ 7 సార్లు, కాంగ్రెస్ పార్టీ 4 సార్లు, స్వతంత్రులు రెండు సార్లు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఒకసారి గెలవడం విశేషం. ప్రతిపక్షంలో ఉన్న సమయంలో ప్రజా పద్దుల కమిటీ ఛైర్మెన్‌గా ప్రభుత్వ ఆర్థిక లావాదేవీలు, ఖర్చుల్లో అక్రమాలను వెలికితీసి ప్రభుత్వాన్ని ఉక్కిరిబిక్కిరి చేయగలిగారు. అంతే కాకుండా ప్రభుత్వ విధానాలను ఎండగట్టి ప్రతిపక్ష పాత్రను సమర్థవంతంగా నిర్వహించడంలో సఫలీకృతం అయ్యారు. ఈ ఎన్నికల్లో అఖండ విజయం సాధించిన పయ్యావుల కేశవ్ పార్టీలో సీనియర్ నాయకుడు కావడంతో ఆయనకు రాష్ట్ర మంత్రివర్గంలో స్థానం ఖాయమని విశ్లేషకులు చెబుతున్నారు.

## పీఏబీఆర్ డ్యాంలోపడి మేజర్ పంచాయతీ జూనియర్ అసిస్టెంట్ సుభాన్ మృతి

- తోటి ఉద్యోగుల మధ్య గొడవతో డ్యాంలోకి దూకాడంటున్న కొందరు - విందు చేసుకోవడానికి పీఏబీఆర్ డ్యాంకు వెళ్లగా చోటుచేసుకున్న ఘటన

ఉరవకొండ, జూన్ 4 ప్రభాతవార్త



పీఏబీఆర్ డ్యాంలో పడి చనిపోయిన జూనియర్ అసిస్టెంట్ సుభాన్

ఉరవకొండ మేజర్ గ్రామ పంచాయతీలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న సుభాన్ (52) పీఏబీఆర్ డ్యాంలో పడి మృతి చెందారు. మంగళవారం ఆయనతోపాటు మేజర్ గ్రామ పంచాయతీకు చెందిన పలువురు ఉద్యోగులు, బిల్లు కలెక్టర్లు విందు చేసుకోవడానికిగాను పీఏబీఆర్ డ్యాంకు వెళ్లిన సమయంలో తోటి ఉద్యోగి, సుభాన్ మధ్య గొడవ జరిగిందని ఈ క్రమంలోనే ఆయన మనస్థాపానికి గురుయ్యారని సమాచారం. గొడవ సద్దుమణిగిన తరువాత సుభాన్ డ్యాం పైనుండి అమాంతం కిందకు దూకేయడంతో తలపగిలి చనిపోయాడని సమాచారం. అయితే ఈ విషయమై స్పష్టత కరువవ్వగా పూర్తీ వివరాలు పోలీసుల విచారణలో తేలాల్సి ఉంది. సుభాన్ దాదాపు రెండేళ్ళ నుంచి మేజర్ గ్రామ పంచాయతీలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్నాడు. ఆయన ప్రస్తుతం అనంతపురంలో స్థిర నివాసం ఏర్పాటు చేసుకోగా ఆయనకు భార్య, ఇద్దరు కుమార్తెలు, కొడుకు ఉన్నారని సమాచారం.

## ఉరవకొండలో అంబరాన్నంటిన టీడీపీ సంబరాలు..!

- కేక్ కటింగ్‌లు, బాణాసంచా పేల్చి మిఠాయిల పంపిణీ
- ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ చిత్రపటంతో కేరింతలు

ఉరవకొండ, జూన్ 4 ప్రభాతవార్త



నియోజకవర్గ కేంద్రం ఉరవకొండలో టీడీపీ శ్రేణుల సంబరాల దృశ్యాలు

నియోజకవర్గ కేంద్రమైన ఉరవకొండలో తెలుగుదేశం పార్టీ శ్రేణుల సంబరాలు మంగళవారం అంబరాన్నం టాయి. కౌంటింగ్ మొదలై న ప్రతి



రౌండులోనూ టీడీపీ అభ్యర్థి పయ్యావుల కేశవ్ మెజార్టీ కనబరుస్తు న్నట్లు తెలియగానే అక్కడ క్కడా రోడ్లపైకి వచ్చిన తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఆపై మధ్యాన్నం ఒంటిగం ట సమయానికే ఉరవకొండ అసెంబ్లీ స్థానం ఫలితం వెలువడి పయ్యావుల కేశవ్ గెలుపొందారని తెలియగానే పెద్దఎత్తున బయటకువచ్చి సంబరాలు చేసుకున్నారు. కాలనీల్లో ఎక్కడిక్కడ కేక్‌లు కట్‌చేయడం, బాణాసంచా పేల్చి మిఠాయిలు పంచడం, ద్విచక్రవాహ నాల్లో కలియతిరగడం కనిపించింది. కొందరు క్లాక్‌టవర్ కూడలిలో సంబరాలు చేసుకున్నారు. అయితే అక్కడికి చేరుకున్న యుపీఎస్ సీఐ సురేష్‌బాబు సిబ్బందితో అక్కడికి చేరుకొని 144 సెక్షన్ అమలులో ఉందని వారిని వారించారు.

## కొత్తపల్లిలో టిడిపి, వైకాపా వర్గాల మధ్య ఘర్షణ - పలువురికి గాయాలు

గుత్తి, జూన్ 4 ప్రభాతవార్త





గాయపడిన టిడిపి కార్యకర్తలు

మండలంలోని టి.కొత్తపల్లి గ్రామంలో తేదేపా వర్గీయులు చేసుకుంటున్న విజయోత్సవ సంబరాల్లో అపశృతి నెలకొని టిడిపి, వైసిపి వర్గాల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది, టిడిపి కార్యకర్తలు బాణసంచా పేలుస్తుండగా వైకాపా కార్యకర్తలు అడ్డుకున్నారు. ఈ ఘర్షణలో టిడిపికి చెందిన ఆంజనేయులు, ఓబన్న, పెద్దయ్యలు, వైకాపాకు చెందిన చంద్ర, సురేష్, నీలకంఠతో పాటు మరో కార్యకర్త గాయపడ్డారు. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## తెలుగు తమ్ముళ్ల సంబరాలు....



పల్లేపల్లి గ్రామంలో సంబరాలు జరుపుకొంటున్న తెదేపా నాయకులు...

రాయదుర్గం రూరల్, జూన్ 04 ప్రభాతవార్త:

రాయదుర్గం నియోజవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కాలవ శ్రీనివాసులు అఖండ మెజార్టీ సాధించడంతో రాయదుర్గం మండలంలో ఉన్న అన్ని గ్రామాల్లోఉన్న తెలుగుదేశంపార్టీశ్రేణులు మంగళవారం సంబరాలు జరుపుకున్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో రాయదుర్గం మరియు రాష్ట్రంలో చంద్రబాబునాయుడు అఖండమైన విజయంసాధించి ప్రభంజనం సృష్టించడంతో ఫలితమంతా 90శాతం సైకిల్‌వైపు మొగ్గుచూపడంతో తెలుగుతమ్ముళ్ల సంబరాలు అంబరాన్ని అంటాయి. బాణాసంచాలు పేల్చి ద్విచక్ర వాహనాల ర్యాలీ గ్రామ గ్రామాల్లో నిర్వహించి సంతోషాన్ని వ్యక్తం చేశారు.

# కేంద్ర ప్రభుత్వాన్ని శాసించే ప్రభుత్వం వచ్చింది



అనంతపురం, జూన్ 4 ప్రభాతవార్త ప్రతినిధి

అప్పుల పాలైన ఆంధ్రరాష్ట్రాన్ని కేంద్రాన్ని శాసించే స్థాయికి తీసుసకెళ్లిన ఆంధ్రరాష్ట్రప్రజలకు అభినందనలు, కృతజ్ఞతలు తెలియజేశారు. కొత్తచెరువు మహిళలు. శ్రీ సత్యసాయి జిల్లా కొత్తచెరువు గ్రామంలోని రైల్వే స్టేషన్ ఏరియాలో గల మహిళలు, కూటమి ప్రభుత్వం భారీ విజయం సాధించడంతో మిఠా యిలు పంచుకొని ఆనందం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాల వల్ల, పరిపక్వతలేనిరాజకీయాలు చేసి ప్రజా పరిపాలన పదాన్ని మార్చేసి భయభ్రాంతులకు గురిచేసి ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేసిన ఈ ప్రభుత్వాన్ని ప్రజలందరూ కలసికట్టుగా ప్రతిపక్ష హోదాకూడా లేకుండా ఒక సందర్భంలో సింగిల్ డిజిట్‌కు పరిమితం చేశారు. రాజకీయ నాయకులు ఎలా పరిపాలించకూడదు అని నిదర్శనంగా జగన్ నిలిచారు. యువతకు ఉద్యోగాలు కల్పించడంలో గ్రూప్ వన్ ఉద్యోగాలలో అవకతవకలుతోపాటు అన్ని డిపార్ట్‌మెంట్లను నిర్వీర్యం చేసిన ఈ ప్రభుత్వం ఓడిపోయినందుకు కేంద్ర ప్రభుత్వానికి పట్టుకొమ్మలా నిలిచిన తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రానున్న సందర్భంగా రాష్ట్రం బాగుపడుతుందని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సుజాతభాస్కర్‌నాయుడు, గంగాదేవి, మనీహరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## జగన్ పాపం పండింది

### - ప్రధాన కార్యదర్శి షేక్ గైబువల్లి



షేక్ గైబువల్లి

అనంతపురం న్యూటౌన్, జూన్ 4 ప్రభాతవార్త

రాష్ట్రంలో యువత, నిరుద్యోగులకు నరకయాతన చూపించిన జగన్‌మోహా న్‌రెడ్డినకు పాపం తగిలిందని మితిమీరిన అహంకారంతో ఘోర ఓటమినకు కారణమై నదని యూత్ ఎడ్యుకేషన్ ఎంప్లాయిమెంట్ అండ్ వెల్ఫేర్ అసోషి యేషన్ రాష్ట్ర అధ్యక్షులు, హిందీ సేవా సదన్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి షేక్ గైబువల్లి తెలి పారు. ఈ సందర్భంగాకూటమిగా ఏర్పడి అత్యధిక మెజార్టీతో గెలుపొందిన చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌కు శుభాకాం క్షలు తెలిపారు. దేశంలో కూడ చక్రం తిప్పే అవకాశ: చంద్రబాబుకు వచ్చిందని రాష్ట్రంలో యువత, నిరుద్యోగులు, ఉపాధ్యా, ఉద్యోగులు, వివిధ వర్గాల ప్రజలు రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తారని ఎంతో ఆశగా చంద్రబాబును గెలిపించాలని రాష్ట్రానికి ప్రత్యేక హోదా తెచ్చి ఆయన రాజకీయ, పరిపాలన అనుభవంతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తారని అశిస్తున్నామని చెప్పారు.

## ఎన్డీఏ కూటమి ఘనవిజయంపై సంబరాలు



సంబరాలు జరుపుకుంటున్న ఎన్డీఏ కూటమి పార్టీల శ్రేణులు

పామిడి, జూన్ 04 ప్రభాతవార్త

సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి ఘనవిజయం సాధిం చటంపై మంగళవారం పామిడి లో సంబరాలు అంబరాన్ని అంటాయి. టిడిపి తిరుగులేని శక్తిగా ఆవిర్భవించటం, జనసేన పార్టీ, బిజెపి అనూహ్య విజయా న్ని కైవసం చేసుకోవటంతో పెద్దఎత్తున జెండాలను చేపట్టి రోడ్లపైకి చేరుకున్న ఆయా పార్టీల శ్రేణులు కేరింతలు కొడుతూ ద్విచక్రవా హనాలతో చక్కర్లు కొట్టి రాష్ట్ర ప్రజలు తమ ఓటుహక్కు ద్వార రాక్షస, నియంత పాలనకు చరమ గీతం పాడుతూ ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించారని జై చంద్రబాబు, జై నరేంద్ర మోదీ, జై పవన్‌కళ్యాన్ అంటూ నినాదాలు చేస్తూ అంబేద్కర్, ఎన్టీఆర్ సర్కిల్స్, పోలీస్‌స్టేషన్ ముందు టపాసుల మోత మోగించారు. చంద్రన్న రాజ్యం ఆవిర్భవించిందని ప్రజలంతా సుభిక్షంగా ఉంటారని తెలిపారు. ఒకవైపు అభి వృద్ధి పనులు మరోవైపు సంక్షేమ పథకాలు అమలు అవుతాయని, పరిశ్రమలు వచ్చి నిరుద్యోగులకు ఉద్యో గాలు వస్తాయని తెలియజేశారు.

## మిగిలిన సీట్ల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానం

అనంతపురం న్యూటౌన్, జూన్ 4 ప్రభాతవార్త

అనంతపురం జిల్లాలోని మహాత్మా జ్యోతిరావు పేలే బిసి సంక్షేమ గురుకుల పాఠశాలలోని ఇంగ్లీష్ మీడియంలో 2024-25 విద్యా సంవత్స రమునకు మిగిలిన సీట్ల భర్తీ కోసం దరఖాస్తు చేసుకోవాలని అనంతపురం జిల్లా ఎంజెపిఎపిబిసిడబ్ల్యూ రెసిడెన్షియల్ పాఠశాలల కన్వీనర్ ప్రిన్సిపాల్ పిఎంకె సంగీతకుమారి మంగళశారం ఒక ప్రకటనలో తెలిపారు. అనంత పురం జిల్లాలో బాలికలు నర్పాల, డీ.హీరేహాల్, గోనబావి అలాగే బాలురకు కుందుర్పి, కొనకొండ్ల పాఠశాలల్లో ఖాళీగా ఉన్న 6, 7, 8, 9వ తరగతిలో వివిధ కేటగిరిలో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీ కోసం ఈ నెల 5వ తేది నుంచి 15వ తేదిలోపు అర్హులైన విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్రవేశ పరీక్ష ఈ నెల 20వ తేదిన విద్యార్థిని విద్యార్థుల వారి సొంత పాత జిల్లాల కన్వీనర్ ప్రిన్సిపాల్స్ స్కూలులో నిర్వహించబడుతుందన్నారు. విద్యార్థులు తల్లిదండ్రుల వార్షిక ఆదాయం ఒక లక్షకు నిర్వహించబడుతుందన్నారు. విద్యార్థుల తల్లిదండ్రుల వార్షిక ఆదాయం ఒక లక్షకు మించరాదన్నారు. పూర్తి వివరాలకు నార్పల ప్రిన్సిపాల్ 9000861117, గోనలబావి 8309483104, డి.హీరేహాల్ 7893306450, కొనకొండ్ల 9490500015, కుందుర్పి 6309292018లకు సంప్రదించాలని కోరారు.

## కూటమి విజయం ప్రజా విజయం



సంబరాలు చేసుకుంటున్న టిడిపి, జనసేన మహిళలు

అనంతపురం ఓల్డ్‌టౌన్, జూన్ 4 ప్రభాతవార్త

మంగళవారం వెలువడిన సార్వత్రిక ఎన్నికల ఫలితాల్లో కూటమి ఘన విజయం సాధిం చిన సందర్భంగా జనసేన పార్టీ రాయలసీమ రీజినల్ ఉమెన్ కో ఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత ఆ పార్టీ మహిళా కార్యాలయం వద్ద జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు చిత్రప టాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇది ప్రజా విజయమని రాష్ట్రానికి పట్టిన దరిద్రం నేటితో తొలగిపోయిందని ఇక కూటమి బాధ్యత రాష్ట్రాన్ని సంక్షేమం, అభివృద్ధి వైపు నడిపించడమే ప్రధాన బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ వీరమహిళలు, తెలుగు మహిళలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి అనంతపురం జిల్లా నుంచి మంత్రి పదవులు ఎవరికో..?

**( మొదటి పేజీ తరువాయి )** ప్రముఖంగా వినిపిస్తోంది. శ్రీ సత్యసాయి జిల్లా నుంచి టిడిపి సీనియర్ నాయకులు, కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్, పెనుకొండ ఎమ్మెల్యే సవిత, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డిలలో ఒకరికి మంత్రిపదవి దక్కే అవకాశం ఉంది. కదిరి స్థానం నుంచి రెండు దశాబ్దాలుగా పార్టీకి సేవలు అందించారని కందికుంట పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. అనంతపురం జిల్లాలో కమ్మ సామాజిక వర్గానికి మంత్రి పదవి ఇస్తే శ్రీ సత్యసాయి జిల్లాలో బిసి సామాజిక వర్గాలకు మంత్రి వర్గంలో స్థానం కల్పించే అవకాశం కనిపిస్తోంది. ఈ పరిస్థితుల్లో మంత్రి వర్గం కూర్పు టిడిపి అధినేతకు కష్టంగా ఉంటుందని, టిడిపి తరపున ఆశావహులు ఎక్కువగా ఉంటుందని అభిప్రాయం వ్యక్తం అవుతుంది.

## అనంతపురం జిల్లాలో గెలిచిన అభ్యర్థుల మెజార్టీలు ఇవే

**( మొదటి పేజీ తరువాయి )** తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డిపై 23,309 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ఈ స్థానంలో టిడిపి అభ్యర్థికి 1,16,140 ఓట్లు రాగా, వైసిపి అభ్యర్థికి 92,811 ఓట్లు వచ్చాయి. రాయదుర్గం స్థానంలో టిడిపి అభ్యర్థి కాలవ శ్రీనివాసులు వైసిపి అభ్యర్థి మెట్టు గోవిందురెడ్డిపై 41,659 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు.

ఈ స్థానంలో టిడిపి అభ్యర్థికి 1,30,309 ఓట్లు రాగా వైసిపి అభ్యర్థికి 88,650 ఓట్లు వచ్చాయి. గుంతకల్లు స్థానంలో టిడిపి అభ్యర్థి గుమ్మనూరు జయరాం వైసిపి అభ్యర్థి వై.వెంకటరామిరెడ్డిపై 6,826 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. ఈ స్థానంలో టిడిపి అభ్యర్థికి 1,01,700 ఓట్లు రాగా, వైసిపి అభ్యర్థికి 94,774 ఓట్లు వచ్చాయి. ఇదేవిధంగా అనంతపురం పార్లమెంట్ స్థానంలో టిడిపి అభ్యర్థి అంబికా లక్ష్మీనారాయణ వైసిపి అభ్యర్థి మాలగుండ్ల శంకర్‌నారాయణపై ఘన విజయం సాధించారు. హిందూపురం లోక్‌సభ స్థానంలో టిడిపి అభ్యర్థి బికె పార్థసారధి వైసిపి అభ్యర్థి శాంతమ్మపై ఘనవిజయం సాధించారు. దీంతో ఉమ్మడి అనంతపురం జిల్లాలో రెండు లోక్‌సభ స్థానాలను టిడిపి చేజిక్కించుకున్నట్లు అయింది.

# పుట్టపర్తిలో పల్లె సింధూర ఘన విజయం

**( మొదటి పేజీ తరువాయి )** 241 పోలింగ్ కేంద్రాలు ఉండగా వాటి పరిధిలో 2,11,062 మంది ఓటర్లు ఉన్నారు. వారిలో 1,82,093 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.ఓట్ల లెక్కింపునకు 14 టేబుళ్లను కేటాయించగా 18 రౌండ్లల్లో పుట్టపర్తి నియోజకవర్గ ఓట్లను లెక్కించారు.ప్రతి రౌండ్‌కి 14 ఈవీఎం లను లెక్కించారు.ప్రతి రౌండ్‌లో ఈవీఎంను లెక్కించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి.మొదటి రౌండ్‌లో టిడిపి అభ్యర్థికి 5052 ఓట్లు రాగా వైసిపి అభ్యర్థి దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి 5966 ఓట్లు సాధించి 914 ఓట్లతో ముందజలో కొనసాగినప్పటికీ రెండు,మూడు రౌండ్‌లలో వరుసగా 1212,మరియు 710 ఓట్లతో టిడిపి అభ్యర్థి పల్లె సింధూరరెడ్డి అధిక్యంలో కొనసాగింది.నాలుగు,ఐదు,ఆరు రౌండ్లలో వరుసగా 115,821,451,ఓట్ల మెజారిటీతో వైసిపి అభ్యర్థి దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి ముందంజలో నిలిచాడు.

ఏడు,ఎనిమిది,తొమ్మిది రౌండ్లలో వరుసగా 2819,2139,1723 ఓట్ల మెజారిటీతో టిడిపి అభ్యర్థి పల్లె సింధూరరెడ్డి ముందంజలో ఉన్నారు.పది,పదకొండవ రౌండ్లల్లో వరుసగా 629,360 ఓట్ల మోజారిటీతో వైసిపి అభ్యర్థి శ్రీధర్‌రెడ్డి ముందంజలో నిలిచారు.తదుపరి 12 నుండి 18 రౌండ్ల వరకు రౌండ్ రౌండ్‌కు వరుసగా మొత్తం 211,481, 5361,6206,6592 చివరి రౌండ్‌లో 7957 ఓట్లు వచ్చాయి.దీంతో పల్లె సింధూరకు మొత్తం 90,173 ఓట్లు రాగా వైసిపి అభ్యర్థి శ్రీధర్‌రెడ్డికి 82,216 ఓట్లు వచ్చాయి. పల్లె సింధూరరెడ్డికి పోస్టల్ బ్యాలెట్ లో టిడిపికి 803 ఓట్లు మెజారిటీ దక్కింది.దీంతో ఉమ్మడి టిడిపి అభ్యర్థి మొత్తం 8760 ఓట్లతో గెలుపొంది పుట్టపర్తి నియోజకవర్గ మొదటి మహిళా ఎమ్మెల్యేగా రికార్డు సృష్టించారు.నియోజకవర్గంలోని ఆరు మండలాలలో బుక్కపట్నం,నల్లమాడ స్వలంగా వైసిపి ఆధిక్యం ఇవ్వగా,పుట్టపర్తి,కొత్తచెరువు,అమడగూరు.ఓడిసి మండలాలలో టిడిపి భారి మెజారిటీ ఇచ్చి టిడిపి విజయానికి దోహదపడ్డాయి.ఈ సంద్భంగా పల్లె సింధూర మీడియా ద్వారా తన గెలుపుకు కారణమైన ప్రతి ఒక్కరికి పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు.పల్లె సింధూరరెడ్డి మొదటిసారిగా పోటిచేసినప్పటికి తన మామ పల్లె రఘునాథ్‌రెడ్డి వివాధ రహితుడు.సౌమ్యుడు,కావాడం దశాబ్దాలుగా టిడిపిలో మంచి గుర్తింపు ఉండడం,నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేలలా అందుబాటులో ఉండి సహకరించడంతో ప్రజలలో తనకంటూ ఒక మార్క్‌ను దక్కించుకోవడంతోనే పల్లె సింధూర విజయం సులభతరమయిందని చెప్పవచ్చు.గత ఎన్నికల్లో 30వేల మెజారిటీతో గెలుపొందిన ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి ఈ ఎన్నికల్లో తీవ్ర పరాభవం చెందాడు.శ్రీధర్‌రెడ్డి స్థానికంగా ప్రజలకు అందుబాటులో లేకపోవడం,బిల్డర్ల నుండి అక్రమ వసూళ్లు చేస్తున్నట్లు ఆరోపణనలు ఎదుర్కోవడం వంటి అంశాలు శ్రీదర్‌రెడ్డి ఓటమికి కారణాలుగా చెప్పవచ్చు.అంతే కాక అసమ్మతి వర్గీయులను లెక్కచేయకపోవడం,సంక్షేమ పథకాలు,వాలంటీర్లే గెలిపిస్తాయని అతినమ్మకం ఈ ఓటమికి దోహదపడ్డాయి.

# పెనుకొండ కోటకు రాణి సవిత...

**( మొదటి పేజీ తరువాయి )** ఉష కౌంటింగ్ కేంద్రం నుంచి బయటకు వెళ్లిపోయారు. పోలింగ్ ఏజెంట్లు సైతం ఓటమి భారంతో అక్కడి నుంచి వెళ్లిపోయారు. తెలుగు తమ్ముళ్ల నియోజకవర్గ వ్యాప్తంగా పెద్ద ఎత్తున సంబరాలు చేసుకున్నారు. పెనుకొండకు చెందిన రవీంద్ర అనే తెలుగుదేశం కార్యకర్త పార్టీ కార్యాలయ వద్ద పొట్టెలును బలిచ్చారు. సవిత విజయం సాధించడం మహిళలు కీలకంగా మారారు.



సంబరాలు చేసుకుంటున్న తెలుగుతమ్ముళ్లు.



కౌంటింగ్ కేంద్రం నుంచి బయటకు వెళ్లుతున్న ఉషశ్రీ

2024 సార్వత్రిక ఎన్నికల్లో కూటమి సునామిలో అధికార పార్టీ వైఎస్సార్ సీపీ కొట్టుకుపోయింది. తెలుగుదేశం పార్టీకి కంచుకోటగా ఉన్న పెనుకొండ 2019లో వైఎస్సార్‌సీపీ విజయం సాధించింది. ప్రస్తుత ఎన్నికల్లో వైకాపా నుంచి మంత్రి ఉష పోటీ చేసింది. తెలుగుదేశం పార్టీ నుంచి మాజీ మంత్రి ఎస్.రామచంద్రారెడ్డి కుమార్తె సవిత పోటీ చేశారు. ఇద్దరూ నువ్వానేనా అనే రీతిలో ప్రచారం చేశారు. పెనుకొండ ప్రజలకు ఎల్లవేళల అందుబాటులో ఉంటూ వారి కష్టల్లో పాలుపంచుకుంటున్న సవితకు నియోజకవర్గం ప్రజలు పట్టం కట్టారు. ఇంతటి భారీ మెజార్టీ అందించి అభిమానాన్ని చాటుకున్నారు. కళ్యాణదుర్గం నుంచి వచ్చిన ఉష పెనుకొండలో పలు అవినీతి ఆరోపణలు ఎదురుర్కొన్నారు. అధికారులు, రియల్టర్లు నుంచి డబ్బు వసూల్లు, మాట వినని వారిని బెధిరించడం వంటి ఆరోపణలు ఉషశ్రీ ఓటమికి ప్రధాన కారణాలు. అదే విధంగా మోనార్క్‌లాగా తాను చెప్పిందే వేదం అనే పంథాతో పార్టీ క్యాడర్‌ను శాసించడం, కొందరి నాయకులకే ప్రాధాన్యత ఇవ్వడం వంటి ఒంటెద్దు పోకడలతో భారీ ఓటమి చవిచూశారు.

# ఉరవకొండలో పయ్యావుల కేశవ్ జయకేతనం..!

**( మొదటి పేజీ తరువాయి )** పూర్తి ఫలితం వెలువడింది. ఉరవకొండలో అసెంబ్లీ స్థానం నుండి ఏ పార్టీ అభ్యర్థి గెలుస్తారో ఆ పార్టీ రాష్ట్రంలో ఓడిపోతుందన్న సెంటిమెంట్‌ను ఆయన బ్రేక్ చేసి 1994 ఫలితాలను 2024లో పునరావృతం చేసి చూపించారు. 15 రౌండ్లు ఓట్ల లెక్కింపు జరుగగా 14 రౌండ్లలో టీడీపీ అభ్యర్థి పయ్యావుల కేశవ్ మెజార్టీ సాధించగా కేవలం 5వ రౌండులో మాత్రమే వైఎస్సార్‌సీపీ అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి 147 ఓట్ల స్వల్ప ఆధిక్యత ప్రదర్శించారు. పోస్టల్ బ్యాలెట్ ఓట్ల విషయానికొస్తే టీడీపీకు 1,496 ఓట్లు, వైఎస్సార్‌సీపీకు 590 ఓట్లు రాగా పయ్యావుల కేశవ్ 900 ఓట్ల మెజార్టీ సాధించారు. మొత్తం ఓట్లలో టీడీపీ అభ్యర్థి పయ్యావుల కేశవ్‌కు 1,02,046 ఓట్లు రాగా వైఎస్సార్‌సీపీ అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డికు 80,342 ఓట్లు వచ్చాయి. ఓట్ల లెక్కింపు అనంతరం జాయింట్ కలెక్టర్, అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి కేతన్‌గార్గ్ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్‌కు గెలుపు డిక్లరేషన్ అందించారు. ఈ అసెంబ్లీ స్థానం నుండి బరిలో నిలిచిన కాంగ్రెస్ పార్టీ (ఇండియా కూటమి) అభ్యర్థి వై.మధుసూదన్‌రెడ్డి 4,529 ఓట్లు సాధించి 3వ స్థానంలో నిలువగా, బీఎస్పీ అభ్యర్థి అంకె తిప్పేస్వామి 3,832 ఓట్లతో 4వ స్థానంలో నిలిచారు. ఆల్ ఇండియా కిసాన్ జనతా పార్టీ అభ్యర్థి కురుబ చిన్నక్కకు 355 ఓట్లు, భారత చైతన్య యువజన పార్టీ అభ్యర్థి బి.పవన్‌కుమార్‌కు 158 ఓట్లు, జై భారత్ నేషనల్ పార్టీ అభ్యర్థి యర్రన్నగారి రామాంజినేయులుకు 177 ఓట్లు, స్వతంత్ర అభ్యర్థులు కరణం భారంగి మోహన్‌దాస్‌కు 178 ఓట్లు, వి.చంద్రశేఖర్‌రెడ్డికు 293 ఓట్లు, కె.దామోదర్‌రెడ్డికు 228 ఓట్లు, విశ్వేశ్వరయ్యకు 469 ఓట్లు వచ్చాయి. ప్రతి రౌండులోనూ పయ్యావుల కేశవ్ ఆధిక్యత ప్రదర్శించడంలో టీడీపీ పార్టీ శ్రేణులు నియోజకవర్గ కేంద్రమైన ఉరవకొండలో క్లాక్‌టవర్ కూడళికి చేరుకొని సంబరాలు జరుపుకున్నారు.



జేఎన్‌టీయూలో జరిగిన ఓట్ల లెక్కింపును పరిశీలించి, జేసీ కేతన్‌గార్గ్‌తో మాట్లాడుతున్న కలెక్టర్ వి.వినోద్‌కుమార్ దృశ్యాలు

**పయ్యావుల కేశవ్ విజయ ప్రస్థానం ఇలా :**

టీడీపీ అభ్యర్థి పయ్యావుల కేశవ్ ఉరవకొండ అసెంబ్లీ స్థానం నుండి 7 సార్లు పోటీ చేసి 1994, 2004, 2009, 2019, 2024 ఎన్నికల్లో ఐదుసార్లు విజయం సాధించారు. 1994లో రాజకీయ అరంగేట్రం చేసిన తొలి ఎన్నికల్లోనే ఆయన తన సమీప ప్రత్యర్థి, ఇండిపెండెంట్ అభ్యర్థి వై.శివరామిరెడ్డిపై 17,691 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. 2004లో జరిగిన ఎన్నికల్లో సీపీఐ (ఎంఎల్) పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన వై.విశ్వేశ్వరరెడ్డిపై 8,225 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. ఆ తరువాత 2009 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన వై.విశ్వేశ్వరరెడ్డిపై 229 ఓట్ల తేడాతో గెలుపొందారు. 2019 ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన వై.విశ్వేశ్వరరెడ్డిపై 2,132 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. 2024 (ప్రస్తుతం) జరిగిన ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డిపై 21,704 ఓట్ల భారీ మెజార్టీతో పయ్యావుల కేశవ్ విజయం సాధించారు. కాగా 1999లో వై.శివరామిరెడ్డి, 2014లో వై.విశ్వేశ్వరరెడ్డి చేతిలో ఓడిపోయారు.

రౌండ్ల వారిగా టీడీపీ, వైసీపీ పార్టీలకు వచ్చిన ఓట్ల వివరాలు

| రౌండు | టీడీపీ | వైఎస్సార్‌సీపీ | ఆధిక్యం |
|---|---|---|---|
| 1. | 6,878 | 5,796 | 1082 (టీడీపీ) |
| 2. | 5,766 | 4,454 | 1,312 (టీడీపీ) |
| 3. | 7,643 | 6,193 | 1,450 (టీడీపీ) |
| 4. | 6,009 | 5,457 | 552 (టీడీపీ) |
| 5. | 5,979 | 6,126 | 147 (వైకాపా) |
| 6. | 6,733 | 5,140 | 1,593 (టీడీపీ) |
| 7. | 6,707 | 5,145 | 1,562 (టీడీపీ) |
| 8. | 6,200 | 5,277 | 923 (టీడీపీ) |
| 9. | 7,440 | 5,564 | 1,876 (టీడీపీ) |
| 10. | 7,101 | 4,359 | 2,742 (టీడీపీ) |
| 11. | 7,243 | 5,282 | 1,961 (టీడీపీ) |
| 12. | 7,568 | 4,983 | 2,585 (టీడీపీ) |
| 13. | 7,155 | 6,049 | 1,106 (టీడీపీ) |
| 14. | 7,338 | 5,664 | 1,674 (టీడీపీ) |
| 15. | 4,202 | 2,930 | 1,272 (టీడీపీ) |

## కదిరి ప్రజల ఆదరాభిమానాలే నన్ను విజయ తీరానికి చేర్చాయి

**( మొదటి పేజీ తరువాయి )** ఓట్ల తనను గెలుపు బాట ఎగురవేయడానికి ఎంతో కృషి చేశారన్నారు. దీంతోపాటు రాష్ట్ర వ్యాప్తంగా బిజెపి, జనసేన, టిడిపి కూటమి సునామీ గాలిలో ఫ్యాన్ రెక్కలు ఊడి ఎగిరి పడ్డాయన్నారు. తనను రెండోసారి గెలిపించి ఎమ్మెల్యే పదవినిచ్చిన కదిరి నియోజకవర్గ ప్రజలకు రుణం తీర్చుకోలేనిదని అన్నారు.

మరీ ముఖ్యంగా తన వెన్నంటి ఉండి కష్ట సుఖాలు తోడునీడగా ఉన్న టిడిపి కార్యకర్తల కృషి అంతేకాక మైనార్టీ సోదర సోదరీమణుల విశేష ఆదరణతో తనకు రెండవ సారి ఎమ్మెల్యేగా అవకాశం ఇచ్చిన ప్రతి ఒక్కరికి శిరస్సు వంచి పాదాభివందనం చేస్తున్నానని కందికుంట ఉద్వేగానికి గురయ్యారు.

# గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యేగా గుమ్మనూరు జయరాం

**( మొదటి పేజీ తరువాయి )** విజయం సాధించడం పట్ల పార్టీ శ్రేణులు సంబరాలు చేసుకుంటున్నాయి. ఎన్నికల బరిలో 14 మంది అభ్యర్థులు వుండగా జయరాంకు 101700 ఓట్లు పోల్ కాగా ప్రత్యర్థి వైవిఆర్‌కు 94874 ఓట్లు పోలయ్యాయి. మిగిలిన వారికి డిపాజిట్లు గల్లంతయ్యాయి. తొలి రెండు రౌండ్లలో టిడిపి ప్రభావం కనిపించినా తదుపరి మరో ఆరు రౌండ్లలో వైకాపా ఆధిపత్యం కానవచ్చింది. తదుపరి వరుసగా అన్ని రౌండ్లలో పోస్టల్ బ్యాలెట్ కలుపుకుని టిడిపి తన ఆధిపత్యాన్ని చాటుకుంది.




గుంతకల్లు నియోజకవర్గం ముఖచిత్రం



టిడిపి కార్యక్తలు సంబరాలు చేస్తున్న దృశ్యం

ఉమ్మడి రాష్ట్రం మొదలుకుని రాష్ట్ర విభజన అనంతరం వరకు టిడిపి ఆవిర్భావం పిమ్మట గుంతకల్లు (గుత్తి) నియోజకవర్గంలో ఏ పార్టీ అభ్యర్థి గెలిస్తే ఆ పార్టీ అధికారం చేపట్టడం రివాజుగా వస్తోంది. అదేవిధంగా ఒక దఫా ఎమ్మెల్యే అయిన వ్యక్తి మరోదఫా ఎమ్మెల్యేగా గెలవడం కూడా కష్టసాధ్యం. ఈ వ్యవహారం యాదృచ్చికమా లేక కాకతాలియమా అన్న అంశాన్ని పక్కన పెడితే జరిగిన పరిణామాలు, రికార్డులను పరిశీలిస్తే ఎవరు కాదనలేదన్న సత్యం గోచరిస్తోంది. రాజకీయచైతన్యమైన, రాజకీయ సంక్షోభమైనా నియోజకవర్గం ఒక ఉదాహరణగా నిలుస్తోందని చెప్పవచ్చు. ఒక్కసారి ఎమ్మెల్యే అయిన వ్యక్తి మరోదఫా ఎన్నికల్లో పాల్గొంటే గెలవడం కష్టసాధ్యం..ఓటమి తథ్యం అన్న నానుడి కొనసాగుతోంది. అందుకు ఉదాహరణగా 1989 సంవత్సరంలో అరికెర జగదీష్ కాంగ్రెస్ అభ్యర్థిగా విజయం సాధించినప్పటికి 1994లో వెంటనే మరోదఫా ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి పరాజయం పాలయ్యారు. 1994లో టిడిపి అభ్యర్థిగా గెలిచిన గాదె లింగప్ప 1999లో కాంగ్రెస్ అభ్యర్థిగా ఘోరపరాజయం పాలయ్యారు. కనీసం డిపాజిట్లు దక్కలేదు. 2014లో రామగోని జితేంద్రగౌడ్ టిడిపి అభ్యర్థిగా విజయం సాధించి 1919లో అదే పార్టీ తరుపున పోటీ చేసి ఘోర పరాజయం పాలయ్యారు. ఒకే అభ్యర్థిగా వరుసగా కాకుండా వేర్వేరుగా పోటీ చేసిన నేపథ్యంలో కేవలం గాదె లింగప్ప మాత్రమే రెండు మార్లు గెలుపొ ందారు. 1985, 1994లో ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఈ నియోజక వర్గంలో విడతల వారిగా పోటీ చేసి రెండు దఫాలుగా ఎమ్మెల్యేగా గెలిచిన ఘనత కేవలం ఆయనకే దక్కింది. 1982లో టిడిపి పార్టీ ఆవిర్భావం తరువాత జరిగిన పోలింగ్ సరళిని పరిశీలిస్తే వాస్తవాలు వెల్లడవుతాయి.

| ఎన్నికల జరిగిన సంతవ్సరం | గెలిచిన అభ్యర్థి | గెలుపొందిన పార్టీ | అధికారం చేపట్టిన పార్టీ |
|---|---|---|---|
| 1.1983 | పత్తిరాజ గోపాల్ | తెలుగుదేశం | తెలుగుదేశం |
| 2.1885 | గాదె లింగప్ప | తెలుగుదేశం | తెలుగుదేశం |
| 3.1989 | అరికెర జగదీష్ | కాంగ్రెస్ | కాంగ్రెస్ |
| 4.1994 | గాదె లింగప్ప | తెలుగుదేశం | తెలుగుదేశం |
| 5.1999 | సాయినాథ్‌గౌడ్ | తెలుగుదేశం | తెలుగుదేశం |
| 6.2004 | నీలావతి | కాంగ్రెస్ | కాంగ్రెస్ |
| 7.2009 | మధుసూదన్‌గుప్తా | కాంగ్రెస్ | కాంగ్రెస్ |
| 8.2014 | జితేంద్రగౌడ్ | తెలుగుదేశం | తెలుగుదేశం |
| 9.2019 | వై.వెంకటరామిరెడ్డి | వైసిపి | వైసిపి |
| 10.2024 | గుమ్మనూరు జయరాం | టిడిపి | ఉమ్మడికూటమి |

గత 3 దశాబ్దాలుగా కొనసాగుతున్న ఆనవాయితీ ప్రస్తుత ఎన్నికల్లో కానవచ్చింది. అనూహ్యంగా వైకాపా నుండి టిడిపిలోకి చేరి గుంతకల్లు అభ్యర్థిత్వాన్ని దక్కించుకున్న గుమ్మనూరు జయరాం ఒడిదుడుకులు ఎదుర్కొని నియోజకవర్గం ఎమ్మెల్యేగా గెలుపొందడం విశేషం. ఆయన గెలుపుకు టిడిపి, జనసేన, బిజెపి ఐకమత్యంతో పనిచేయడంతో విజయం సాధ్యమైందని చెప్పవచ్చు.

# కూటమి అభ్యర్థి సత్యకుమార్ యాదవ్ గెలుపు



ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్

**( మొదటి పేజీ తరువాయి )** కట్టడం జరిగిందని, మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డికి ధీటుగా సత్యకుమార్ యాదవ్‌పోటీ పడ్డారని ధర్మవరం ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. టిడిపి, బిజెపి, జనసేన నాయకులతో కార్యకర్తలతో ఈ విసయం పూర్తి విశ్వాసాన్ని నమ్మకాన్ని పెంచింది. ఉత్కంఠ భరితంగా మంగళవారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు లేపాక్షి మండలం చోళసముద్రంలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ధర్మవరం నియోజకవర్గం కౌంటింగ్ కొనసాగింది. ఎక్కడా ఎటువంటి గొడవలు జరగకుండా ఎస్పీ ఆదేశాల మేరకు డిఎస్పీ శ్రీనివాసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. మొత్తం మీద ధర్మవరం నియోజకవర్గంలో ఎన్డీయే కూటమి అభ్యర్థి విజయం పట్ల అన్ని వర్గాల వారు నియోజకవర్గప్రజలు కూడా సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. తొలుత ఈవిఎం మిషన్లు ఓపెన్‌కావడం కొంత ఇబ్బందిని కలగజేసింది. అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవడంతో ఎన్నికల కౌంటింగ్ సులువుగా జరిగింది. రాజకీయ చరిత్రలోనే ఓ అద్భుత రాజకీయ విజయాన్ని సాధజించడం ఎన్‌డిఏ అభ్యర్థికి దక్కింద.ఇ ఈ విజయం పట్ల టిడిపి, జనసేన, బిజెపి, ఎంఆర్‌పిఎస్ నాయకులు 24 గంటలపాటు ప్రచారంలో చెమటోడ్చి విజయానికి కృషి చేశారు. చివరికి సత్యకుమార్ 2,974 ఓట్ల మెజార్టీతో ఘన విజయం సాధించారు. మొత్తం మీద ధర్మవరం నియోజకవర్గంలో ఎ టువంటి గొడవలు, గలాటలు, సంఘటనలు జరగకుండా డిఎస్పీ శ్రీని వాసులు ఆధ్వర్యంలో పూర్తిగా విజయం సాధజంచారని తెలుప వచ్చన్నారు. ధర్మవరం పట్టణంలో వన్‌టౌన్, టూ టౌన్, రూరల్ సిఐలు తమ సిబ్బందితో పూర్తిగా భద్రతతో కూడిన బందోబస్తును ఏర్పాటు చేయడం వలన ప్రజలు కూడా ఊపిరి పీల్చుకున్నారు. రాష్ట్రంలో చంద్రబాబునాయుడ, ధర్మవరం నియోజకవర్గంలో ఎన్డీయే కూటమి అభ్యర్థి కుమార్ యాదవ్ విజయం పట్ల రాజకీయ విశ్లేషకులు కూడా ఆశ్చర్యపోయేలా ఫలితాలు రావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు కూడా తెలియజేశారు. తదుపరి ధర్మవరం నియోజకవర్గంలోని టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు కూడా సత్యకుమార్ యాదవ్ విజయం పట్ల హర్షం వ్యక్తం చేశారు.



విజయాన్ని అభిమానులతో పంచుకుంటున్న సత్యకుమార్

04ATP04_04ATP04.qxd 04-06-2024 PM 11:54 Page 1



# నా విజయం చంద్రబాబుకే అంకితం

## - ముఖ్యమంత్రిగానే అసెంబ్లీలో అడుగుపెడతానన్న శపథం నెరవేరబోతోంది - అనవసరంగా చంద్రబాబును జైలుకు పంపిన పాపం వెంటాడింది - తొలి విలేఖరుల సమావేశంలో కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

కళ్యాణదుర్గం, జూన్ 4 ప్రభాతవార్త

కళ్యాణదుర్గం ఎమ్మెల్యేగా సాధించిన విజయం టిడిపి అధినేత చంద్రబాబునాయుడుకు అంకితం ఇస్తున్నట్లు హర్షధ్వానాల మధ్య అమిలినేని సురేంద్ర బాబు ప్రకటించారు. కౌంటింగ్ పూర్తి అయ్యాక 37,069 భారీ ఓట్ల అధిక్యతతో గెలుపొందాక అయన తొలి విలేఖరుల సమావేశం నిర్వహించి ప్రసంగిస్తూ ముఖ్య మంత్రిగానే రాష్ట్ర అసెంబ్లీలో అడుగుపెడతానని శపథం చేసిన తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు శపథం నెరవేరబోతోందన్నారు. అంతేకా కుండా రాష్ట్రంలో అరారకపాలన అంతమైందని, అన్యాయంగా చంద్రబాబునాయుడును 53 రోజుల పాటు జైలులో ఉంచిన దుష్టపాలనను ప్రజలు గమనించారన్నారు. పులివెందుల్లో కూడా జగన్మోహన్‌రెడ్డి ఓడిపోయి ఉంటే బాగుండేదని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం, భారతీయ జనతా పార్టీ, జనసేనల కూటమికి అపూర్వ విజయాన్ని అందించిన ప్రజలు కూటమి పట్ల విశ్వనీయతను చాటుకున్నారని, ఈ ఎన్నికల విజయం చారిత్రాత్మకమని పేర్కొన్నారు. చంద్రబాబు నాయకత్వంలో కూటిమ సమిష్ఠి కృషితో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు జరుగుతుందని అభిప్రాయ పడ్డారు.



సమావేశంలో ప్రసంగిస్తున్న అమిలినేని సురేంద్రబాబు

ఈ సందర్భంగా కౌంటింగ్ అనంతరం విజయోత్సవంలో పాల్గొన్న కళ్యాణదుర్గం నియోజకవర్గ ప్రజలు, నాయకులు, కార్యకర్తలు గజ మాలతో అమిలినేని సురేంద్ర బాబును సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

# తాడిపత్రి నియోజకవర్గం ఎమ్మెల్యేగా జె.సి అశ్మిత్‌రెడ్డి ఘనవిజయం

## - వైసిపి అభ్యర్థి కేతిరెడ్డి పెద్దారెడ్డిపై 29,068 ఓట్ల మెజార్టీతో గెలుపు

తాడిపత్రిఅర్బన్, జూన్ 4 ప్రభాతవార్త

మంగళవారం వెలువడిన 2024-సార్వత్రిక ఎన్నికల ఫలితాల్లో తాడిపత్రి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేగా జె.సి అశ్మిత్‌రెడ్డి తన సమీప ప్రత్యర్థి సిట్టింగ్ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిపై 29,068 ఓట్ల మెజార్టీతో ఘనవిజయం సాధించారు. ఈ సందర్భంగా జె.సి అశ్మిత్‌రెడ్డి తాడిపత్రి నియోజకవర్గం ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేశారు. తనను ఎంతో నమ్మి అఖండ మెజార్టీతో గెలిపించిన ఓటర్లకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తాడిపత్రి నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ఆంధ్రప్రదేశ్‌లోనే ఉన్నత స్థానానికి తీసుకెళతానని ఆయన తెలియచేశారు.



జె.సి అశ్మిత్‌రెడ్డి

# మడకశిర ప్రజల మనుసు గెలుచుకొన్న

## మారాజు ఎంఎస్ రాజు

మడకశిర జూన్ 04 ప్రభాతవార్త; ఆంధ్రప్రదేశ్ శాసన సభ సార్వత్రిక ఎన్నికల ఫలితాల్లో మడకశిర నియోజకవర్గం నుండి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ఎంఎస్. రాజు 354 ఓట్ల మెజార్టీతో గెలు పొందారు. రాష్ట్ర వ్యాప్తంగా పోటీ చేసిన అభ్యర్థులందరు సుమారు నెల రోజుల పాటు ప్రచారం చేస్తే మడకశిరలో తేదేపా కూటమి అభ్యర్థి ఎంఎస్. రాజు కేవలం పదిహేడు రోజులు మాత్రమే రాత్రనక పగలనక తిండి నిద్రహారాలు మాని గెలుపే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇంఛార్జ్ గుండుమల తిప్పేస్వామితో కలసి ప్రచారం చేసి మడకశిర నియోజకవర్గ ప్రజల మనసును గెలుచుకొని జూన్ 4వతేది వెలువడిన ఎన్నికల ఫలితాలలో విజయం సాధించి సంహగిరి సింహాసనాన్ని అధిరోహించాడు ఎంఎస్.రాజు.



డిక్లరేషన్ ఫారంతో ఎంఎస్.రాజు

# తండ్రికి పెదనాన్నకు మించిన మెజార్టీ సాధించిన జెసి అస్మిత్‌రెడ్డి

## - మొదట్లో గట్టి పోటీ ఇచ్చిన ఎమ్మెల్యే పెద్దారెడ్డి

అనంతపురం, జూన్ 4 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం జిల్లా తాడిపత్రి నియోజకవర్గంలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి జెసి అస్మిత్‌రెడ్డి తన సమీప వైసీపీ ప్రత్యర్థి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిపై 27731 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. తాడిపత్రిలో జెసి సోదరులు నిలుపుకున్నట్లు అయ్యింది. తాడిపత్రి నియోజకవర్గం నుంచి జెసి దివాకర్‌రెడ్డి ఆరు మార్లు, జెసి ప్రభాకర్‌రెడ్డి ఒక్కమారు ఎమ్మెల్యేగా గెలుపొందారు. వారి ఇద్దరికి రాని మెజార్టీ జెసి అస్మిత్‌రెడ్డి సాధించడంతో తాడిపత్రిలో ప్రజలు మెజార్టీపై చర్చించుకుంటున్నారు. తాడిపత్రి నియోజకవర్గంలోఓ పెద్దవడుగూరు మండలం నుంచి ఎన్నికల కౌంటింగ్ ప్రారంభమవుతుంది. మొదటి మూడు రౌండ్లలో జెసి అస్మిత్‌రెడ్డి మొదటి రౌండ్ 126 రెండో రౌండ్ 219, మూడో రౌండ్‌కు 321 ఓట్ల మెజార్టీ సాధజంచారు. వైఎస్ఆర్‌సిపి స్థాపించినప్పటి నుంచి పెద్దవడుగూరు మండలం ఆ పార్టీకి కంచుకోటగా ఉండేది, పెద్దవడుగూరు మండలంలో 2024 ఎన్నికల ఫలితాలలో టిడిపి, వైసీపీల మధ్య హోరాహోరీ పోరు నడిచింది. అనంతరం యాడికి మండలం పెద్దపప్పూరు మండలం తాడిపత్రి రూరల్ మండలం, తాడిపత్రి మున్సిపాలిటీలో జేసి అస్మిత్‌రెడ్డికి భారీ ఓట్లు పోలయ్యాయి. పోస్టల్ బ్యాలెట్‌లో సుమారు 633 ఓట్లుపోలయ్యాయి. జేసి అస్మిత్‌రెడ్డికి ఈవిఎం ద్వారా ఒక లక్ష 13 వేల 098 ఓట్లు వచ్చాయి. వైఎస్ఆర్‌సిపి అభ్యర్థి కేతిరెడ్డి పెద్దారెడ్డికి 86వేల 24 ఓట్లు పోలయ్యాయి. 27వేల 731 ఓట్ల మెజార్టీతో జేసి అస్మిత్‌రెడ్డి విజయం సాధించారు. జెసి అస్మిత్‌రెడ్డి విజయం సాధించడంతో తెలుగుదేశం పార్టీ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు.



పోలింగ్ కేంద్రంలో స్థానిక టిడిపి నేతలతో జేసి అస్మిత్‌రెడ్డి

# తాడిపత్రికి 16వ ఎమ్మెల్యేగా జేసీ అస్మిత్‌రెడ్డి

## ః ఇప్పటివరకు అత్యధిక మెజారిటీ అస్మిత్‌రెడ్డిదే ః జేసీ కుటుంబం నుంచి మూడవ ఎమ్మెల్యే

తాడిపత్రి, జూన్ 4, ప్రభాతవార్తః తాడిపత్రి శాసనసభ స్థానానికి జేసీ అస్మిత్‌రెడ్డి 16వ ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. తాడిపత్రి నియోజకవర్గానికి ఇప్పటి వరకు ఎన్నికైన ఎమ్మెల్యేల్లో అస్మిత్‌రెడ్డే అత్యధిక (27,731) ఓట్ల మెజారిటీతో నెగ్గడం విశేషం.

జేసీ కుటుంబం నుంచి ఎన్నికైన మూడవ ఎమ్మెల్యేగా ఆయన ప్రత్యేకతను చాటుకున్నారు. గత ఎన్నికల్లో కేతిరెడ్డి పెద్దా రెడ్డితో తలపడి 7,577 ఓట్ల తేడాతో అపజయాన్ని చవిచూశారు. హోరా హోరీగా జరిగాయనుకున్న ఈ ఎన్నికల్లో ఆయన సాధించిన మెజారిటీ చూస్తే ఏకపక్షంగా సాగాయని పలువురు భావిస్తున్నారు.

ఈ ఎన్నికల్లో జేసీ అస్మిత్‌రెడ్డికి 1,13,755 ఓట్లు రాగా, వైసీపీ అభ్యర్థి పెద్దారెడ్డికి 86,024 ఓట్లు పోలయ్యాయి. పోస్టల్ బ్యాలెట్ నుంచి ప్రతి మండలంలోనూ అస్మిత్‌రెడ్డి మెజారిటీ సాధించారు.

# బెట్టింగ్‌లో రూ.కోటి కొట్టిన టిడిపి నేత

హిందూపురం, జూన్ 4 ప్రభాతవార్త

రాష్ట్ర వ్యాప్తంగా ఎంతో ఉత్కంఠ రేకెత్తించిన సార్వత్రిక ఎన్నికల ఫలితాలు వెలువడక ముందు జోరుగా బెట్టింగ్‌లు జరిగిన విషయం తెలిసిందే. హిందూపురంలో బాలయ్య హాట్రిక్ కొడతారని ధీమాతో పార్టీ ముఖ్యనేత ఒకరు దాదాపు కోటి రూపాయలు బెట్టింగ్‌లో గెలిచినట్లు సమాచారం. బాలకృష్ణ గెలుపును ఎవరూ ఆపలేరని కొన్ని రోజులుగా ఛాలెంజ్ చేస్తూ ఆ నాయకునితో పాటు పలువురు ఇతర నాయకులు కూడా బెట్టింగ్‌లు కట్టారు. ఊహించిన విధంగానే బాలకృష్ణ ఘనవిజయం సాధించడంతో భారీ మొత్తంలో ఆ నాయకుడు చేజిక్కించుకోవడం పట్టణంలో హాట్ టాపిక్‌గా మారింది.

# శ్రీసత్యసాయిజిల్లాలో కూటమి క్లీన్ స్వీప్...కుదేలైన వైసిపి

## - అంచనాలకు మించి తారుమారైన ఫలితాలు



హిందూపురం: నందమూరి బాలకృష్ణ (తెదేపా)(మెజారిటీ: 32597)



పెనుకొండ: సవితమ్మ (తెదేపా)(మెజారిటీ: 32,165)



పుట్టపర్తి: పల్లె సింధూర రెడ్డి (తెదేపా) (మెజారిటీ:8,760)



కదిరి: కందికుంట వెంకట ప్రసాద్ (తెదేపా) (మెజారిటీ: 6,265)



ధర్మవరం: సత్యకుమార్ (భా.జ.పా) (మెజారిటీ :3,734 )



మడకశిర: ఎం.ఎస్.రాజు (తెదేపా) (మెజారిటీ: 351)

( మొదటి పేజీ తరువాయి ) అభ్యర్థులు కైవసం చేసుకోవడంతో అనూహ్యంగా ఫలితాలు తారుమారయ్యాయి. ఓటరు నాడి పట్టడంలో అధికార పార్టీ నేతలు పూర్తిగా విఫలమయ్యారనే చెప్పవచ్చు. ముఖ్యంగా గత ఎమ్మెల్సీ ఎన్నికలలో సైతం పట్టభద్రుల నుండి ప్రభుత్వ వ్యతిరేకత తీవ్రంగా బహిర్గతమై నప్పటికీ అధికార పార్టీ ఎలాంటి హోంవర్క్ చేయకుండా రంగంలోకి దిగడంతోనే ఇలాంటి చేదు ఫలితాలను రుచి చూడాల్సి వచ్చిందని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాలకు ఎలాంటి ప్రాధాన్యత ఇవ్వక పోవడం, ప్రజలకు అందించిన అరకొర సంక్షేమ పథకాలే మాకు అండగా నిలుస్తాయని అతిగా విశ్వసించడం కూడా వైసిపిని దెబ్బ కొట్టినట్లు తెలుస్తున్నది. రెండు పార్టీలు పోటా పోటీగా ఓటర్లకు డబ్బులు పంచినట్లు బహిరంగంగానే చర్చ సాగుతోంది. ఒక ఓటుకు సుమారు రూ.1000ల నుండి రూ.2000ల రూపాయల వరకు ఇరు పార్టీల అభ్యర్థులు పంచినా ఫలితాలు మాత్రం తెదేపా కూటమికే అనుకూలంగా రావడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఇక ఫలితాల విషయానికి వస్తే హిందూపురం పార్లమెంట్‌పరిధిలో 16,56,775 ఓట్లు ఉండగా, 7,04,191 పురుష ఓట్లు, 6,99,032 మహిళల ఓట్లు, 36 మంది ఇతరుల ఓట్లతో కలపి మొత్తం 14,03,259 ఓట్లు 84.70 శాతంతో పోలయ్యాయి. పార్లమెంట్ కూటమి అభ్యర్థి బి.కె.పార్థ సారథి 1,25,615 ఓట్ల భారీ మెజారిటీతో ప్రత్యర్థి శాంతపై గెలుపొందారు. హిందూపురం అసెంబ్లీ నియోకవర్గంలో 249,174 ఓట్లు ఉండగా 97654 పురుష ఓట్లు, 96246 మహిళల ఓట్లు6 ఇతరుల ఓట్లు వెరసి 1,93,906 ఓట్లు 85% శాతం పోలయ్యాయి. వీటిలో సిట్టింగ్ ఎమ్మెల్యే, ప్రముఖ సినీనటుడు బాలకృష్ణ 1,07,250 ఓట్లు పోలవగా , ప్రత్యర్థి దీపిక వేణు 74,653 ఓట్లు సాధించగా, 32,597 వేల ఓట్ల భారీ మెజారిటీతో గెలుపొందారు. పెనుకొండలో 2,35,986 ఓట్లు ఉండగా 1,03,609 పురుష ఓట్లు, 1,01,581 మహిళల ఓట్లు, 2 ఇతరుఓట్లు వెరసి 2,05,192 ఓట్లు 86.95% ఓట్లు పోలయ్యాయి. వాటిలో సవితమ్మ1,11,960 ఓట్లు పోలవగా, తన ప్రత్యర్థి మంత్రి ఉషశ్రీ చరణ్ 79,795 ఓట్లు సాధించగా సవితమ్మ 32,165 ఓట్ల భారీ మెజారిటీతో గెలుపొందడం విశేషం. పుట్టపర్తిలో 2,11,062 ఓట్లు ఉండగా, 90,962 ఓట్లు, 91,123 మహిళల ఓట్లు, 5 ఇతరుల ఓట్లు వెరసి 1,82,090 ఓట్లు 86.27%తో పోలయ్యాయి.

ఇక్కడ టిడిపి అభ్యర్థి పల్లె సింధూరా రెడ్డికి 91,741 ఓట్లు పోలవగా, సిట్టింగ్ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డికి 82,981 ఓట్లు పోలయ్యాయి. దీంతో పల్లె సింధూర రెడ్డి 8,760 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. కదిరిలో 2,53,420 ఓట్లు ఉండగా, 1,02,411 పురుష ఓట్లు, 1,03,796 మహిళ ఓట్లు, 7 ఇతరుల ఓట్లు వెరసి 2,06,214 ఓట్లు 81.37%తో పోలయ్యాయి. వాటిలో కందికుంట వెంకట ప్రసాద్1,03,610 ఓట్లు పోలవగా, తన సమీప ప్రత్యర్థి బిఎస్ మగ్బుల్ అహ్మద్ 97,345ఓట్లు పోలయ్యాయి. దీంతో కందికుంట వెంకట ప్రసాద్ 6,265 ఓట్లతో గెలుపొందారు. మడకశిరలో 2,10,804 ఓట్లు ఉండగా, 93,355 పురుష ఓట్లు, 91,003 మహిళల ఓట్లు వెరసి 87.45% ఓట్లు పోలయ్యాయి. వీటిలో ఎం.ఎస్.రాజు79,983 ఓట్లు పొలవగా, సమీప ప్రత్యర్థి ఈరలక్కప్పకు 79,632 ఓట్లు పోలయ్యాయి.దీంతో ఎం.ఎస్.రాజు 351 ఓట్లతో గెలుపొందారు. అలాగే ధర్మవరంలో 2,45,758 ఓట్లు ఉండగా, వాటిలో 1,08,851 పురుష ఓట్లు, 1,09,427 మహిళ ఓట్లు, 14 ఇతరుల ఓట్లు పోలై 88.82% ఓట్లు పోలయ్యాయి. ఇక్కడ సిట్టింగ్ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డికి 1,02,810 ఓట్లు రాగా బిజెపి అభ్యర్థి సత్యకుమార్‌కు 1,06,544 ఓట్లు పోలయ్యాయి. ఆది నుండి కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ఆధిక్యం కనబరస్తూ వచ్చినప్పటికీ, చివరకు అనూహ్యంగా 3,734 ఓట్లతో బిజెపి అభ్యర్థి సత్యకుమార్ విజయం సాధించడం విశేషం. ఈ ఎన్నికల్లో హిందూపురం ఎమ్మెల్యే అభ్యర్థి నందమూరి బాకృష్ణ శ్రీసత్యసాయిజిల్లాలో అత్యధిక మెజారిటీతో గెలుపొందగా, మడకశిర ఎమ్మెల్యే అభ్యర్థి ఎం.ఎస్.రాజు స్వల్పమెజారిటీతో గెలుపొందారు.

# జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన సాధారణ ఎన్నికలు-2024 కౌంటింగ్

## - ఎన్నికల ప్రక్రియకు సహకరించిన అందరికీ ధన్యవాదాలు
## - జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్‌కుమార్

అనంతపురం కలెక్టరేట్, జూన్ 4 ప్రభాతవార్త

విజయవంతంగా కౌంటింగ్ నిర్వహణకు సహకరించిన జిల్లా ప్రజలకు, ఓటర్లకు, జిల్లా రెవెన్యూశాఖ అధికారులు, సిబ్బంది, అన్ని శాఖల అధికారులు, సిబ్బంది, జిల్లా అధికారులు, నోడల్ అధికారులు, రిటర్నింగ్ అధికారులు, ఏఆర్ఒలు, సూపర్‌వైజర్లు, అసిస్టెంట్లు, మైక్రో అబ్జర్వర్లు, పోలీసు అధికారులు, సిబ్బంది, కేంద్ర బలగాలు, అన్ని రకాల నిఘా స్క్వాడ్లు, సెక్టోరియల్ అధికారులు, జిల్లా స్థాయి నుండి గ్రామ వరకు అన్ని శాఖల అధికారులు, సిబ్బంది, ఇతర ఎన్నికల అధికారులు, తహశీల్దార్లు, మున్సిపల్ కమీషనర్లు, ఎంపిడిఒలు, సిబ్బందికి ఎన్నికల కౌంటింగ్ అబ్జర్వర్లకు, జిల్లా ఎస్పికి జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్‌కుమార్ ధన్యవాదాలు తెలియచేశారు. అదేవిధంగా ప్రశాంతంగా కౌంటింగ్ నిర్వహణకు సహకరించిన అభ్యర్థులు, పోలింగ్ ఏజెంట్లు, రాజకీయ పార్టీలు, సంస్థలు, మీడియాకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేశారు. అనంతపురం నగరంలో వున్న జెఎన్‌టియులోని కౌంటింగ్ హాల్‌లో మంగళవారం ఉదయం నుండి కౌంటింగ్ ప్రక్రియ పూర్తయ్యే వరకు పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గాల కౌంటింగ్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో రాప్తాడు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి కౌంటింగ్ పరిశీలకులు మనీష్‌సింగ్, ఉరవకొండ కళ్యాణదుర్గం, శింగనమల అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి కౌంటింగ్ పరిశీలకులు జి.అజయ్‌నాథ్ ఝు, రాయదుర్గం, తాడిపత్రి, గుంతకల్లు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి కౌంటింగ్ పరిశీలకులు అజయ్ కుమార్, జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్, నగర పాలక సంస్థ కమీషనర్ మేఘ స్వరూప్, జిల్లా పరిషత్ సిఇఒ వైఖోమ్ నిదియాదేవి, అసిస్టెంట్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, డిఎఫ్ఒ వినీత్ కుమార్, డిఆర్ఒ జి.రామకృష్ణారెడ్డి, రిటర్నింగ్ అధికారులు రాణిసుస్మిత, వి.శ్రీనివాసులురెడ్డి, వసంతబాబు, వెన్నెల శ్రీను, జి.వెంకటేష్, శిరీష, కరుణ కుమారి, పార్లమెంటరీ నియోజక వర్గం ఏఆర్ఒ రమేష్‌రెడ్డి, ఎన్నికల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

# కళ్యాణదుర్గం ఎమ్మెల్యేగా ఘన విజయం సాధించిన అమిలినేని సురేంద్రబాబు

**( మొదటి పేజీ తరువాయి )** భారీ విజయాన్ని చేజిక్కించుకున్నారు. కళ్యాణదుర్గం నియోజకవర్గం నుండి తొలిసారిగా పోటీ చేసిన సురేంద్రబాబును కళ్యాణదుర్గం నియోజ కవర్గం ప్రజలు, టిడిపి నాయకులు, కార్యకర్తలు ఎంతో అదరణ చూపి అయన విజయంలో భాగస్వామ్యులు కావడం విశేషం. కళ్యాణదుర్గం అభ్యర్థిగా టిడిపి అధిష్టానం ప్రకటించిన సందర్భంలో అయన కళ్యాణదుర్గంలో అడుగుపెట్టిన ఎంట్రీ అదిరింది. అయన కళ్యాణదుర్గంలో అడుగుపెట్టినప్పటి నుండి కళ్యాణదుర్గం సమగ్రాభివృద్ధి కోసం చేపట్టే పథకాల గురించి చేసిన ఎన్నికల ప్రకటన, హామీలు ప్రజలను అకట్టుకున్నాయి. ప్రధానంగా దశాబ్దకాలంగా అచరణకు నోచుకోని బిటిపి-కుందుర్పి బ్రాంచ్ కెనాలు ద్వారా 114 చెరువులకు సాగునీరు తీసుకువచ్చి కళ్యాణదుర్గం కరువుకు శాశ్విత పరిష్కారం చూపుతామని, వెనుకుబాటుతనంతో సరైన గ్రామీణ రహదారులకు నోచుకోని పరిస్థితిని గమనించి రహదారుల నిర్మాణానికి అయన ఇచ్చిన హామీ విశేషంగా అకట్టుకుంది. దీనితోపాటు తెలుగుదేశం పార్టీ ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలతో పాటు, కళ్యాణదుర్గం నియోజకవర్గ అభివృద్ధికి అమిలినేని సురేంద్రబాబు స్వయంగా రూపొందించుకున్న 12 అంశాల మ్యానిఫెస్టో కూడా ప్రజల్లోకి తీసుకెళ్లడంలో చేసిన విశేషకృషి ప్రజల్లో నమ్మకాన్ని పెంచింది. దీనికితోడు అమిలినేని సురేంద్రబాబు సతీమణి రమాదేవి, సోదరి రాధమ్మ, కుటుంభ సభ్యులు రాజగోపాల్, అవినాష్, ధర్మతేజ, సోదరులు ఎర్రిస్వామి తదితరులు ఊరు-వాడ, వీధి వీధినా చేసిన ఇంటింటి ప్రచారంతో దూసుకుపోయిన వైనం కలసి వచ్చింది. తనయుడు యువ నాయకులు యశ్వంత్ ప్రత్యేక ప్రణాళికతో చేసిన ప్రచారం కూడా నియోజకవర్గ ప్రజలను, మేధావులను, విద్యా వంతులను అకట్టుకుంది. మరోవైపు నియోజకవర్గంలోని వివిధ సామాజక వర్గాలకు చెందిన కుల సంఘాలను ప్రజావేదికలో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి అందరి అదరాభిమానాలను చూరగొన్నారు. ఒక్కమాటలో చెప్పాలంటే కళ్యాణదుర్గం ప్రాంతాన్ని సమగ్రంగా అభివృద్ధి చేస్తారని ప్రజలు, వివిధ రంగాల్లోని ప్రజలు విశ్వసించి అమిలినేనిని కళ్యాణదుర్గం ప్రజాప్రతినిధిగా అద్భుతంగా అదరించారని భావిస్తున్నారు. ఏది ఏమైనా తెలుగుదేశం పార్టీకి కంచుకోటగా ఉన్న కళ్యాణదుర్గం నియోజకవర్గంలో అమిలినేని సురేంద్రబాబు కొత్త నాయకత్వంతో ప్రజలను, పార్టీని సమర్థవంతంగా నడిపిస్తారన్న అభిప్రాయాలు సర్వత్రా వ్యక్తం అవుతున్నాయి,



అభివాదం చేస్తున్న కళ్యాణ దుర్గం కూటమి అభ్యర్థి అమిలినేని సురేంద్ర బాబు

# ఎమ్మెల్యేగా బండారు శ్రావణిశ్రీ విజయం

**( మొదటి పేజీ తరువాయి )** బండారు శ్రావణిశ్రీ మాట్లాడుతూ.. రాష్ట్ర అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రజలందరూ చంద్రబాబునాయుడుపై నమ్మకంతో తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమికి ఓటు వేశారని ఆమె అన్నారు. నియోజకవర్గం నుంచి తనను గెలిపించిన నియోజకవర్గ ప్రజలందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిజయజేశారు. తనపై నమ్మకంతో ఓటు వేసి గెలిపించిన ప్రజల నమ్మకాన్ని వమ్ముకాకుండా నియోజకవర్గ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషిచేస్తానని ఆమె తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా సెంటిమెంట్‌గా గుర్తింపు పొందిన శింగనమలనియోజకవర్గం మరోసారి బండారు శ్రావణిశ్రీ గెలుపుతో సెంటిమెంట్ మరోసారి నిరూపి తమైందని చెప్పవచ్చు. అనంతరం ఆమె ఎన్నికల డిక్లరేషన్ అధికారి నుంచి డిక్లరేషన్ ఫారం అందుకున్నారు.



ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

# బాలయ్య హాట్రిక్

**( మొదటి పేజీ తరువాయి )** విశేషం. చివరి ఫలితాలను పరిశీలిస్తే బాలకృష్ణకు 1,07,250 ఓట్లు రాగా, వైసిపి అభ్యర్థి దీపికకు 74,653 ఓట్లు వచ్చాయి. స్వామిప రిపూర్ణానంద 1512 ఓట్లు మాత్రమే సాధించి ఎలాంటి ప్రభావం చూపించలేక పోయారు. కాంగ్రెస్ అభ్యర్థి ఇనాయతుల్లా 8958 ఓట్లను సాధించారు. కాగా నోటాకు 1686 మంది ఓటు వేశారు. మొత్తం మెజార్టీ బాలకృష్ణకు 32,597 వచ్చింది. పోస్టల్ బ్యాలెట్లలో కూడా ఘననీయంగా ఓట్లు పడాయి. నియోజకవర్గంలో చిలమత్తూరు మండలంలో టిడిపికి 18506 ఓట్లు రాగా, వైసిపికి 15224 ఓట్లు వచ్చాయి. ఈ మండలంలో 3282 ఓట్ల మెజార్టీ బాలయ్యకు వచ్చింది. అదే విధంగా లేపాక్షిలో టిడిపికి 16389 రాగా వైసిపికి 12325 ఓట్లు పోలయ్యాయి. ఇక్కడ 4064 ఓట్ల మెజార్టీ బాలకృష్ణకు వచ్చిం ది. మరోవైపు హిందూపురం రూరల్‌లో టిడిపికి 24322 ఓట్లు రాగా వైసిపికి 13829 ఓట్లు వచ్చా యి. ఈ మండలంలో 10433 మెజార్టీ టిడిపికి వచ్చింది. హిందూ పురం మున్సిపాలిటీలో టిడిపికి 14818 ఓట్ల మెజార్టీ వచ్చింది. లేపాక్షి మండలంలో లేపాక్షి తరువాత కంచి సముద్రం పంచాయ తీలో అత్యధికంగా 635 ఓట్ల మెజార్టీ రావడం విశేషం. ఫలితాలు వెలవడగానే బాల కృష్ణ నివాసానికి భారీ సంఖ్యలో అభిమానులు, కార్యకర్తలు తరలిరావడంతో వారందరిని ఉద్దేశించి బాలయ్య అభివాదం చేస్తూ ధన్యవాదాలు తెలిపారు. విజయవాడలో విజయోత్సవాల్లో పాల్గొనేందుకు మధ్యాహ్నమే విజయవాడకు బాలయ్య హుటాహుటిన తరలివెళ్లారు. కాగా ఎన్నికల అధికారి నుండి బాలకృష్ణ గెలుపు డిక్లరేషన్ ఫారంను చీఫ్ ఎలక్షన్ ఏజెంట్, మున్సిపల్‌మాజీచైర్మన్ అనిల్ కుమార్ అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శులు డాక్టర్ సురేంద్ర, శ్రీనివాసరావు, బాలాజీ, జిల్లా పార్టీ అధ్యక్షులు వడ్డే అంజనప్ప, బేవనహళ్లి ఆనంద్ కుమార్, మంగేష్, పట్టణాధ్యక్షులు డిఇ రమేష్, పార్లమెంట్ కో ఆర్డినేటర్ చంద్రమోహన్‌యాదవ్, తదితరులు పాల్గొన్నారు.



డిక్లరేషన్ ఫారం అందుకుంటున్న చీఫ్ ఎలక్షన్ ఏజెంట్ అనిల్‌కుమార్

# రాప్తాడులో రికార్డు స్థాయిలో మెజార్టీతో విక్టరీ



కుటుంబ సభ్యులతో ఎమ్మెల్యేపరిటాల సునీత

**( మొదటి పేజీ తరువాయి )** సుపరిపాలన అందిస్తామన్న టిడిపికి మధ్యజరిగిన పోరులో పరిటాల సునీత భారీ విజయం సాధజంచారు. ఎమ్మెల్యే పరిటాల సునీత గత ఐదారు నెలలుగా పార్టీ పార్టీ శ్రేణులు అలుపెరుగని పని చేసి, బాబు సూపర్ సిక్స్, ఉమ్మడి మేనిఫెస్టోలోని పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే కాకుండా వైసీపీ వైఫల్యాలను, దుర్మార్గాలను ప్రజలకు అర్థమయ్యేలా వివరించారు. గ్రామ గ్రామాన, వీధి వీధి తిరుగుతూ టిడిపి కోసం పని చేశారు. పరిటాల కుటుంబంలో పరిటాల శ్రీరామ్, ఆయన సతీమణి జ్ఞాన, సిద్ధార్థ ఆయన సతీమణి తేజశ్వి , వారి కుటుంబ సభ్యు లంతా అలుపెరుగకుండా పని చేశారు. ఫలితంగా మంగళవారం నాటి ఫలితాల్లో వారి శ్రమ కనిపించింది. పరిటాల సునీత గెలుపు తర్వాత అనంతపురంలోని ఆమె నివాసం వద్దకు వేలాదిగా పార్టీ శ్రేణులు నాయకులు తరలివచ్చారు. బాణాసంచా కాలుస్తూ, పూల వర్షం కురిపిస్తూ మిఠాయిలు పంచుకుంటూ, డప్పులు వాయిస్తూ ఇలా సంబరాలు మిన్నంటాయి. పరిటాల సునీత మళ్లీ మంత్రి కాబోతున్నారంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. తన కుటుంబ సభ్యు లు, శ్రేయోభిలాషులతో కలిసి పరిటాల సునీత రామగిరి మండలం వెంకటా పురం వెళ్లారు. అక్కడ పరిటాల ఘ్రూట్ వద్ద డిక్లరేషన్ ఫాంను ఉంచి, ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా పరిటాల సునీత ఉద్వేగానికి లోనయ్యారు. పరిటాల సునీతతోపాటు ఆమె కుమారుడు ధర్మవరం టిడిపి ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్, పార్టీ నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చే దిశగా పని చేస్తామన్నారు. ఈ గెలుపు తమపై మరింత బాధ్యత పెంచిందన్నారు.

# ఉమ్మడి అనంతపురం జిల్లాలో టిడిపి క్లీన్ స్వీప్

**( మొదటి పేజీ తరువాయి )** తాడిపత్రి స్థానంలో వైసీపీ అభ్యర్థి కేతిరెడ్డి పెద్దారెడ్డిపై టిడిపి అభ్యర్థి జెసి అస్మిన్‌రెడ్డి, రాప్తాడు స్థానంలో టిడిపి అభ్యర్థి సునీత, వైసీపీ అభ్యర్థి తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డిపై భారీ మెజార్టీతో విజయ ఢంకా మోగించడం విశేషంగా చొప్పవచ్చు. అనంతపురం అర్బన్ స్థానంలో కొందరు టిడిపి నేతలు సహకరించక పోయినప్పటికీ, అనంతపురం అర్బన్‌రాజకీయాలకు కొత్త అయినప్పటికీ టిడిపి అభ్యర్థి పారిశ్రామిక వేత్త తగ్గుపాటి ప్రసాద్ చివరి నిమిషంలో భరిలోదిగి భారీ మెజార్టీతో గెలుపొందడం విశేషం.